### విలేఖరులు కావలెను

ప్రజాపక్షమే లక్ష్యంగా సీనియర్ జర్నలిస్టు మేడే శాంతికుమార్ సారధ్యంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుంచి వెలువడుతున్న ధర్మఘంట తెలుగు దినపత్రికకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాలకు జిల్లా ప్రతినిధులు, నియోజకవర్గాల ఇన్‌చార్జీలు, మండల విలేఖరులు కావలెను. ఆసక్తి గల వారు తమ బయోడేటాను ఈక్రింది చిరునామాకు పంపించగలరు..

స్ఫూర్తి పబ్లికేషన్స్, నెం: 7-8-94/2, శ్రీనగర్ కాలనీ, పానగల్ రోడ్డు, నల్లగొండ-508001. ఫోన్ నెం: 9885826108.
E-mail: shanthimama@gmail.com



ప్రజల కోసం - ప్రకృతి కోసం - సామాన్యుని గొంతుకగా - సామాజిక సమరంగా స్ఫూర్తి పబ్లికేషన్స్ వారి

# ధర్మఘంట

తెలుగు జాతీయ దిన పత్రిక

TELTEL/2012/47103

సంపుటి : 12 సంచిక :105 నల్గొండ | శుక్రవారం 11-07-2025 ఎడిటర్ : మేడే శాంతికుమార్ | పేజీలు : 4 వెల : రూ.1/-


## రేవంత్ రెడ్డి వాస్తు భయంతో సెక్రటేరియట్‌కు రావడం లేదు..



భద్రాద్రి :భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత నిర్వహించిన మీడియా సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై తీవ్ర విమర్శలు గుప్పించారు.ముఖ్యమంత్రి వాస్తు భయంతో సచివాలయానికి రావడం లేదని, కానీ మీడియా ముందు సవాళ్లు విసురుతూ హద్దులు మీరుతున్నారని వ్యాఖ్యానించారు.కవిత మాట్లాడుతూ.. బీసీలకు మద్దతుగా 22వ తేదీన రైలు రోకో ఆందోళన చేపట్టనున్నట్లు ప్రకటించారు. బీసీలపై ప్రభుత్వం చేస్తున్న సర్వే న్యాయబద్ధంగా లేదని, గతంలో కెసిఆర్ చేసిన బిసి సర్వేలో 52 శాతం వచ్చినా.. ఇప్పుడిదే ప్రభుత్వం సర్వే చేస్తే 46 శాతం మాత్రమే చూపించడం అనుమానాస్పదమన్నారు. కొత్తగూడెం సిపిఐ పార్టీ బీసీ బిల్లుకు మద్దతు ఇవ్వలేదని గుర్తు చేస్తూ.. ఇలాంటి పార్టీలు అవసరమా అనే దానిపై బిసి యువత ఆలోచించాలన్నారు.

కవిత ఆరోపించిన మరో ప్రధాన అంశం.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక్కసారైనా "జై తెలంగాణ" అన్నారా అ ని ప్రశ్నించారు. కోట్లాది ప్రజల పోరాటంతో ఏర్పడిన తెలంగాణను ఈ ప్రభుత్వం అంగమౌతుందని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో రైతులు అడగకుం డానే సంక్షేమ పథకాలు ఇచ్చినవారు కెసిఆర్ మాత్రమేనన్నారు.ప్రస్తుతం రైతులకు విత్తనాలు, పురుగు మందులు లభ్యం కాకుండా పోయిందని, ప్రభుత్వ నిర్వాహక లోపాన్ని ఎండగట్టారు. రేవంత్ రెడ్డి బీసీలకు మద్దతుగా మాట్లాడితే ఆచరణలో చూపించాల్సిన అవసరం ఉందన్నారు.కొత్తగూడెం పరిశ్రమల జిల్లా అయినప్పటి కీ.. అధిక కాలుష్యం సమస్యగా మారిందని, దాన్ని నిర్మూలించేందుకు చర్యలు తీసుకుంటామని కవిత హామీ ఇచ్చారు. ఇక్కడ మూడు మంది మంత్రులు ఉన్నా విమానాశ్రయం రాలేదని, జాగృతి ఆధ్వర్యంలో విమానాశ్రయ నిర్మాణం కోసం కృషి చేస్తామన్నారు. ఆంధ్రప్రదేశ్ లో విలీనం అయిన ఐదు మండలాలను తిరిగి తెలంగాణలో కలిపేందుకు కృషి చేస్తామన్నారు. రాములవారి భూములపై జరుగుతున్న పరిణామాలపై స్పందిస్తూ.. అవసరమైతే ఏపీ సీఎం చంద్రబాబుకు లేఖ రాస్తానన్నారు.

## ఢిల్లీకి సిద్ధరామయ్య.. సీఎం మార్పుపై కీలక వ్యాఖ్యలు

బెంగళూర్ :కర్ణాటకలో ముఖ్యమంత్రి మార్పు జరగబోతుందంటూ ఇటీవల పెద్ద ఎత్తున దుమారం చెలరేగింది. కొంత మంది ఎమ్మెల్యేలు కూడా ఆ ప్రకటన చేశారు. డీకే. శివకుమార్‌కు 100 మందికి పైగా ఎమ్మెల్యేల మద్దతు ఉందని..ఇప్పుడు ముఖ్యమంత్రి మార్పు జరగకపోతే వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ ఘోరంగా ఓడిపోతుందని ఆ పార్టీ ఎమ్మెల్యే ఒకరు మీడియాతో చెప్పారు. దీంతో హైకమాండ్ పెద్దలు రంగంలోకి దిగి చర్చలు కూడా జరిపారు.తాజాగా ఇదే అంశంపై ముఖ్యమంత్రి సిద్ధరామయ్య స్పందించారు. ఊహాగానాలకు తెరదించుతూ ఒక జాతీయ ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో క్లారిటీ ఇచ్చేశారు. ఐదేళ్ల పాటు తాను ముఖ్యమంత్రిగా ఉంటానని తేల్చి చెప్పారు. నాయకత్వ మార్పుపై ఊహాగానాలను తోసిపుచ్చారు. డీకే.శివకుమార్‌కు ఆశయాలు ఉండొచ్చు.. అలా చాలా మందికి కూడా ముఖ్యమంత్రి పోస్టుపై ఆశ ఉండొచ్చని తెలిపారు. తాను ఎక్కడికీ వెళ్లడం లేదని.. ఐదేళ్లు తానే ఉంటానని పేర్కొన్నారు. అసంతృప్తిపై వస్తున్న వార్తలను కొట్టిపారేశారు.2023లో కర్ణాటకలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. మొదటి నుంచి ముఖ్యమంత్రి పోస్ట్‌పై వివాదం నడిచింది. తొలుత డీకే.శివకుమార్ పేరే వినిపించింది. కానీ చివరికి సిద్ధరామయ్యకే ఆ పదవి వరించింది. అప్పట్నుంచీ ఊహాగానాలు



వినిపిస్తున్నాయి. తాజాగా అదే పంచాయితీ చోటుచేసుకోవడంతో కర్ణాటకలో పొలిటికల్ దుమారం చెలరేగింది. ఈ నేపథ్యంలో కర్ణాటక ఇన్‌చార్జ్, ఏఐసీసీ జనరల్ సెక్రటరీ రణ్‌దీప్ సింగ్ సుర్జేవాలా అసంతృప్తి ఎమ్మెల్యేలతో సమావేశం అయ్యారు.ప్రస్తుతం హైకమాండ్‌ను కలిసేందుకు సిద్ధరామయ్య, డీకే.శివకుమార్ ఢిల్లీకి వెళ్లారు. గురువారం కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ (ఆర్గనైజేషన్) కేసీ వేణుగోపాల్‌తో ఇద్దరూ సమావేశం కానున్నట్లు వర్గాలు తెలిపాయి. ఇక గురువారం సాయంత్రం రాహుల్ గాంధీని డీకే.శివకుమార్ కలవనున్నారు.

## భారత్‌కు 500 శాతం సుంకాలు విధిస్తాం..

వాషింగ్టన్,ట్రంప్ రెండోసారి అధికారంలోకి వచ్చాక దూకుడుగా వ్యవహరిస్తున్నారు. మిత్ర దేశాలను కూడా శత్రు దేశాలుగా మార్చుకుంటున్నారు. ఆయా దేశాలపై భారీగా సుంకాలు విధించి తీవ్ర వ్యతిరేకతను మూట గట్టుకున్నారు.ఇప్పటికీ అదే ఒరవడి కొనసాగిస్తున్నారు. ఇక రష్యా-ఉక్రెయిన్ యుద్ధం ఆపేందుకు ట్రంప్ శతవిధాలా ప్రయత్నించారు. కానీ సాధ్యం కాలేకపోయింది. నిత్యం అక్కడ దాడులు జరుగుతూనే ఉన్నాయి. ఉక్రెయిన్‌పై రష్యా భీకర దాడులు చేస్తోంది. ఈ విషయం ట్రంప్‌కు రుచించడం లేదు. దీంతో రష్యాపై ఒత్తిడి తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు. రష్యాను కంట్రోల్‌లోకి తేవాలంటే దాని మిత్ర దేశాలపై 500 శాతం సుంకాలు విధించాలని కేబినెట్ సమావేశంలో ట్రంప్ వ్యాఖ్యానించినట్లు తెలుస్తోంది.రష్యాను కంట్రోల్‌లోకి తెచ్చేందుకు దాని మిత్ర దేశాలపై దెబ్బ కొట్టాలని ట్రంప్ భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో రష్యా ఇంధనాన్ని కొలుగోలు చేసే దేశాలపై భారీగా సుంకాలు విధించాలని ప్రణాళిక రచిస్తున్నారు. రష్యా మిత్ర దేశాలపై 500 శాతం సుంకాలను ప్రతిపాదించే అమెరికా సెనేట్ బిల్లుకు ట్రంప్ సంపూర్ణ మద్దతు ఇచ్చారు. సెనేటర్ లిండ్సే గ్రాహం బిల్లును తీసుకొచ్చారు. ఉక్రెయిన్‌పై రష్యా దాడులు ఆపేందుకే ఈ బిల్లు యొక్క ముఖ్య ఉద్దేశం అని సమాచారం.రష్యా ఇంధనాన్ని భారత్, చైనా కొనుగోలు చేస్తోంది. ఈ నేపథ్యలో భారత్, చైనాలపై భారీగా 500 శాతం సుంకాలను విధించాలని ట్రంప్ సూచించినట్లు సమాచారం. అదే జరిగితే భారత్‌పై తీవ్ర ప్రభావం పడే సూచనలు కనిపిస్తున్నాయి.రష్యాపై



నిషేధం విధించే బిల్లును ట్రంప్ సన్నిహిత మిత్రుడు సెనేటర్ లిండ్సే గ్రాహం ఈ ఏడాది ప్రారంభంలో ప్రవేశపెట్టారు. ఇప్పటికే 84 మంది సహ-స్పాన్సర్ల మద్దతు ఉంది. ఉక్రెయిన్‌పై రష్యా క్రూరమైన దాడి ఆపాలంటూ మిత్ర దేశాలైన చైనా, భారతదేశంపై సుంకాల పేరుతో ఒత్తిడి తీసుకురావడమే మార్గమని గ్రాహం అన్నారు. బిల్లు ఆమోదం పొందుతుందని తాను భావిస్తున్నట్లు చెప్పారు.ఇటీవల వాషింగ్టన్‌ను సందర్శించిన సమయంలో భారత విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ మాట్లాడుతూ.. ఈ బిల్లును భారతదేశం నిశితంగా పరిశీలిస్తోందని అన్నారు. ఇంధన భద్రతపై భారతదేశం ఆందోళనలను తెలియజేయడానికి భారత రాయబార కార్యాలయం, రాయబారి సెనేటర్ గ్రాహంతో సంప్రదింపులు జరుపుతున్నారని చెప్పారు.

## గుర్తింపు కార్డుల్లో ఆధార్ ఎందుకు చేర్చలేదు.. ఈసీని ప్రశ్నించిన సుప్రీం ధర్మాసనం



పాట్నా:బీహార్ అసెంబ్లీ ఎన్నికల ముందు ఓటర్ల జాబితా సవరణపై తీవ్ర దుమారం చెలరేగుతోంది. కేంద్ర ఎన్నికల సంఘం అధికార పార్టీ రిగ్గింగ్‌కు పాల్పడే విధంగా వ్యవహరిస్తోందని కాంగ్రెస్ తీవ్ర ఆరోపణలు చేసింది.జూన్ 25న బీహార్‌లో ఎన్నికల సంఘం ప్రత్యేక సమావేశం నిర్వహించింది. ఈ సమావేశం తర్వాతే రాజకీయ దుమారం చెలరేగింది. అధికార పార్టీకి అనుకూలంగా ఎన్నికల సంఘం వ్యవహరిస్తోందని కాంగ్రెస్ ఆరోపించింది. ఎన్నికల సంఘం స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ఓటర్ల జాబితా సవరణకు పూనుకుంది. దీన్ని సవాలు చేస్తూ సుప్రీంలో పది పిటిషన్లు దాఖలయ్యాయి. అధికార పార్టీకి అనుకూలంగా ఈసీ వ్యవహరిస్తోందని ప్రతిపక్ష పార్టీలు సుప్రీంకోర్టును ఆశ్రయించాయి. గురువారం ధర్మాసనం విచారణ చేపట్టగా.. ఈ సందర్భంగా పోల్ కసరత్తు సమయాన్ని న్యాయస్థానం ప్రశ్నించింది. ఆధార్ కార్డును మినహాయించడంపై ఎన్నికల సంఘం తీరును తీవ్రంగా తప్పుపట్టింది. ఈసీ తప్పనిసరి చేసిన 11 పత్రాల జాబితాలో ఆధార్ కార్డు ఎందుకు లేదనే దానిపై ప్రత్యక్ష సమాధానం ఇవ్వాలని ఎన్నికల సంఘం నుంచి వివరణ కోరింది. 10 పిటిషన్లను న్యాయమూర్తులు సుధాంషు ధులియా, జోయ్‌మల్య బాగ్చిలతో కూడిన ఇద్దరు సభ్యుల ధర్మాసనం విచారించింది.పిటిషనర్ తరపు సీనియర్ న్యాయవాది గోపాల్ శంకరనారాయణన్ వాదనలు వినిపిస్తూ.. అన్ని పిటిషన్ల వెనుక ప్రధాన కారణం ఆధార్ అని పేర్కొన్నారు. ఎన్నికల సంఘం గుర్తింపు కార్డు ను గణన పత్రాల జాబితా నుంచి తొలగించడమేనని తెలిపారు. కోర్టు విచారణ సందర్భంగా సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వి మాట్లాడుతూ.. ఈసీ తీరుతో అర్హత ఉన్న ఓటరు కూడా తన ఓటు హక్కును కోల్పోవడమేనన్నారు. ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీస్తుందని, ప్రాథమిక నిర్మాణాన్ని నేరుగా దెబ్బతీస్తుందని వ్యాఖ్యానించారు.పౌరసత్వాన్ని నిర్ణయించే అధికారం ఈసీకి లేదని న్యాయస్థానం తెలిపింది. పౌరసత్వాన్ని నిరూపించుకోవాలని ఓటర్లను ఈసీ బలవంతం చేస్తోందని ధ్వజమెత్తింది. జూలై 25 కల్లా అధీకృత డాక్యుమెంట్లు చూపించకుంటే%ౌ% ఓటర్లను జాబితా నుంచి తొలగిస్తున్నారని పిటిషనర్లు ఆరోపించారు. ఈ రివిజన్ వల్ల ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, బీసీ ఓటర్లను జాబితా నుంచి తొలగించేందుకే ఈ కసరత్తు చేపట్టారని ప్రతిపక్ష పార్టీలు ఆరోపించాయి. బీజేపీని వ్యతిరేకిస్తున్న వర్గాలను ఓటర్ల జాబితా నుంచి తొలగించే ప్రక్రియ చేపట్టారని ఆరోపణలు చేశాయి. ఎన్నికలకు అతి తక్కువ సమయం ఉన్న నేపథ్యంలో స్పెషల్ రివిజన్ ఆపివేయాలని విపక్షాలు కోరాయి. ఈ సందర్భంగా ఎన్నికల సంఘం తీరును ధర్మాసనం తప్పుపట్టింది. దీనిపై వివరణ ఇవ్వాలని కోరింది.ఈ ఏడాది చివరిలో జరిగే ఎన్నికల కోసం ఈసీ తీవ్ర కసరత్తు చేస్తోందని.. బుధవారం ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ తెలిపారు. అనర్హుల పేర్లను తొలగించి, అర్హులైన పౌరులను మాత్రమే ఓటర్ల జాబితాలో చర్చుడానికి రెండు దశాబ్దాలుగా తీవ్ర కసర్తు చేస్తున్నట్లు పోల్ బాడీ తెలిపింది. ఈ కార్యక్రమంలో ఓటర్లు ఉత్సాహంగా పాల్గొంటున్నారని జ్ఞానేష్ కుమార్ తెలిపారు.అయితే బీహార్‌లో జరుగుతున్న ఓటర్ల జాబితా ప్రక్రియపై విపక్షాలు తీవ్ర నిరసనలు వ్యక్తం చేశారు. లోక్‌సభ ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో తమకు అనుకూలంగా బీజేపీ రిగ్గింగ్ పాల్పడిందని.. ఇప్పుడు బీహార్‌లో కూడా అదే మాదిరిగా ఎన్డీఏ చేయబోతుందని ఆరోపించారు. దీన్ని ఎట్టి పరిస్థితుల్లో అనుమతించబోమని పేర్కొన్నారు.

## ఆ బాధ్యత ప్రభుత్వానిదే.. కల్తీ కల్లు ఘటనపై కేటీఆర్



హైదరాబాద్, జులై 10: నగరంలో కల్తీ కల్లు తాగి ఆరుగురు మరణించడంపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. హైదరాబాద్‌లో కల్తీ కల్లు బారిన పడి ఆరుగురు ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరమన్నారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా నిలవాలన్నారు. ఒక్కొక్క కుటుంబానికి 20 లక్షల రూపాయల నష్టపరిహారం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న బాధితులకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉండి మెరుగైన చికిత్స అందించాలని కోరుతున్నట్లు మాజీ మంత్రి తెలిపారు.కుటుంబం కోసం కాయాకష్టం చేసే కష్టజీవులు కల్తీ కల్లు బారిన పడకుండా జాగ్రత్త పడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే అని స్పష్టం చేశారు. ఇంత మంది చనిపోతే ఇప్పటి వరకూ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం చాలా దారుణమని మండిపడ్డారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉండేందుకు ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుంటుందో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేస్తూ మాజీ మంత్రి కేటీఆర్ సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్టు చేశారు.కాగా... కల్తీ కల్లు ఘటనలో తాజాగా మరొకరు మరణించారు. కల్తీ కల్లు భాధితురాలు నర్సమ్మ (54) ఈఎస్ఐ హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ పరిస్థితి విషమించడంతో మృతిచెందినట్లు వైద్యుల తెలిపారు. మృతురాలు సాయిచందు కాలనీ వాసి. నర్సమ్మ మృతితో కల్తీ కల్లు మృతుల సంఖ్య ఆరుకు చేరింది.

## నగరంలో.. 90శాతం కల్తీ కల్లే విక్రయం..

హైదరాబాద్ , రాష్ట్రంలో ఒకప్పుడు ఈత, తాటి చెట్లు విపరీతంగా ఉండేవి. 50 ఏళ్ల నుంచి వ్యవసాయం, రహదారుల విస్తరణ, పట్టణాల పెరుగుదలతో చాలాచోట్ల చెట్లను కొట్టేశారు. గతంలో హైదరాబాద్‌నగర పరిసరాలలో విరివిగా కనిపించే ఈత, తాటి చెట్లు ఉండగా, ప్రస్తుతం నగరానికి 50 కిలోమీటర్ల లోపు అవి కనిపించదకుం డా పోయాయి. పట్టణాలకు 50 కి.మీ. లోపు తగినన్ని ఈత, తాటి చెట్లు లేకపోతే కల్లు దుకాణాలను మూసివేయాలి.మొదటి నుంచీ కల్లుకు గిరాకీ ఉండడంతో సహజ సిద్ధంగా చెట్ల నుంచి తీసే కల్లు స్థానంలో మత్తు రావడానికి ప్రమాదకరమైన క్లోరల్ హైడ్రేట్, డైజోపామ్, అల్ప్రాజోలమ్ వంటివి కలిపి కల్లును విక్రయిస్తుండడంతో ప్రజల ఆరోగ్యంపై ప్రభావం పడింది. అం దుకు తాజా సంఘటనే నిదర్శం. కూకట్‌పల్లి చుట్టుపక్కల ఉన్న కల్లు దుకాణాల్లో రెండు మూడు రోజుల కిత్రం కల్లు తాగిన వారిలో నలుగురు మృతి చెందగా.. 31 మందికి పైగా అస్వస్థతతో ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారని ఎక్సైజ్ పోలీసులు తెలిపారు.కల్తీ కల్లు విక్రయంలో ఎక్సైజ్ శాఖ తీసుకున్న చర్యలు శూన్యమని పలువురు సామాజికవేత్తలు ఆరోపిస్తున్నారు. మందు కల్లుతో అనారోగ్య సమస్యలు రావడంతో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నగరంలో ఆ కల్లును తయారుచేసి విక్రయించే దుకాణాలను మూసివేసింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తర్వాత గీత కార్మికులకు ఉపాధి పేరుతో నగరంలో ఆయా దుకాణాలను ప్రభుత్వం తెరిపించడంతో విక్రయాలు చేపట్టారు. ఎలాంటి కల్లును విక్రయించాలన్న దానిపై ఎక్సైజ్‌శాఖ ప్రత్యేక దృష్టి పెట్టకపోవడంతో 90 శాతం మందులతో తయారు చేసిన కల్లునే విక్రయిస్తున్నారన్న ఆరోపణలున్నాయి.

నిబంధనలు బేఖాతరు

నగరంలో నిర్వహిస్తున్న కల్లు దుకాణాల సొసైటీలు ఈత చెట్ల నుంచి తీసిన కల్లునే విక్రయించాలన్న నిబంధన ఉన్నా ఎవరూ పట్టించుకోవడం లేదు. మందులతో తయారు చేసిన కల్లును కాంపౌండ్‌లలో విక్రయిస్తుండడం తో ఆ కల్లు తాగిన వారు అస్వస్థతకు గురవుతున్నారు. ఈ విషయం ఎక్సైజ్ శాఖకు తెలిసినా పట్టించుకోవడం లేదు. ఈత చెట్లు లేని చోట వందలాది సంఖ్యలో కల్లు దుకాణాలకు ప్రభుత్వం ఎలా అనుమతిస్తుందని పలువురు ప్రశ్నిస్తున్నారు.



నిషా కోసమే..

నగరానికి ఉపాధి నిమిత్తం వలస వచ్చిన వారిలో మెజారిటీ ప్రజలు నిషా కోసం కల్లు తాగుతున్నారు. గ్రామీణ ప్రాంతాలతో పోల్చితే నగరంలో విక్రయించే కల్లులో మత్తు తీవ్రత ఎక్కువగా ఉండడంతో కల్లు తాగే వారితో దుకాణాలు రద్దీగా ఉంటున్నాయి. కూకట్‌పల్లి, మూసాపేట లాంటి ప్రాంతంలో ఉన్న కల్లు దుకాణాలకు రోజూ 150-200 మంది కల్లు తాగేందుకు వస్తున్నట్లు అక్కడి దుకాణాల నిర్వహకులు పేర్కొంటున్నారు. నగరంలో ఉన్న కల్లు దుకాణాలన్నీ పేద, మధ్య తరగతి, కూలీలు ఎక్కువగా నివసిస్తున్న ప్రాంతాల్లోనే ఉన్నాయి.

### ఇందిరమ్మ ఇళ్లలో ఎంపి కోటా పెట్టాలి

హైదరాబాద్, ఇందిరమ్మ ఇళ్లలో ఎంపిలకు వాటా ఇవ్వాలని కోరుతూ..తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డికి మెదక్ ఎంపీ రఘునందన్ రావు బహిరంగ లేఖ రాశారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికలో ఎంపీలకు కూడా 40 శాతం కోటా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యేల మాదిరిగానే ఎంపీలు కూడా ప్రజల చేత ఎన్ని-కై-న ప్రజాప్రతినిధులే అని పేర్కొన్నారు. పార్టీలకు అతీతంగా 17 మంది ఎంపీలకూ అవకాశం కల్పించాలని కోరారు. లబ్ధిదారుల ఎంపికలో సహేతుకత పెరగడానికి ఇది దోహదపడుతుందన్నారు. పేద ప్రజలకు మరింత న్యాయం జరగడం కోసమే ప్రధాన మంత్రి ఆవాస్ యోజన నిధులు కూడా ఇందులో వినియోగిస్తున్నట్లు- వివరించారు. గతంలో ఎంపీగా పనిచేసిన సీఎం రేవంత్ వెంటనే నిర్ణయం తీసుకుంటారని ఆశిస్తున్నట్లు- రఘునందన్‌రావు

## కాసులకు కక్కుర్తి.. సెలబ్రిటీలపై సజ్జనార్ షాకింగ్ కామెంట్స్

హైదరాబాద్,తమ స్వలాభం కోసం బెట్టింగ్ యాప్ లను ప్రమోట్ చేస్తూ యువత బంగారు భవిష్యత్ ను చిద్రం చేస్తున్న వీళ్లా సెలబ్రిటీలు!? అంటూ సినీ సెలబ్రిటీలు ఇతర సెలబ్రిటీలపై వీసీ సజ్జనార్ ఫైర్ అయ్యారు.సమాజ శ్రేయస్సుకు నాలుగు మంచి పనులు చేసి యువతకు ఆదర్శంగా ఉండాల్సిన మీరు.. బెట్టింగ్ యాప్ లకు బానిసలను చేసి ఎంతో మంది యువకుల మరణాలకు కారణం అయ్యారు. మీరు బెట్టింగ్ కు ప్రోత్సహించడం వల్లే యువత బంధాలు, బంధుత్వాలను మరిచి కన్న తల్లిదండ్రులను చంపేస్తున్నారు.దొంగతనాలు చేస్తూ నేరాల బాట పడుతున్నారు.

బెట్టింగ్ భూతాన్ని ప్రచారం చేసిన మీరు ఈ సమస్యలకు ప్రధాన కారకులు కాదా!? ఆలోచించండి. కాసులకు కక్కుర్తి పడి.. సామాజిక బాధ్యత ఏమాత్రం లేకుండా సమాజం ఎటుపోయిన పర్లేదనే మీ ధోరణి సరైంది కాదు అని ఆయన అన్నారు. సినీ, యూట్యూబ్, సోషల్ మీడియా రంగాల్లో కలకలం సృష్టించిన బెట్ యాప్ స్కామ్ ఇప్పుడు మరో మలుపు తిరిగింది.సైబరాబాద్ పోలీసుల ఎఫ్ఐఆర్‌ను ఆధారంగా చేసుకుని, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) ప్రివెంజన్ ఆఫ్ మనీ లాండరింగ్ యాక్ట్ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు




ప్రారంభించింది. ఈ కేసులో ఇప్పటికే 29 మంది ప్రముఖులు ఈడీ యొక్క జాబితాలో ఉన్నట్లు సమాచారం. వారిలో ప్రముఖ టాలీవుడ్ నటులు, యూట్యూబర్స్, సోషల్ మీడియా ఇన్ఫ్లెన్సర్లు ఉన్నారు. ఈ క్రమంలో వారిపై సజ్జనార్ కామెంట్స్ చేశారు.

## సంపాదకీయం

**శుక్రవారం 11-07-2025**

# ‘సివిల్స్’ను సరిదిద్దాల్సిన సమయమిది

కొడితే ఏనుగు కుంభస్థలాన్నే కొట్టాలి. నెగ్గితే సివిల్ సర్వీస్ పరీక్షల్లోనే నెగ్గాలి- యువతరంలో చాలామంది ఉన్నతాశయమిది. మన దేశంలో బ్రిటిష్ హయాం నుంచీ నిర్వహిస్తున్న ఈ పరీక్షల్లో కాలక్రమంలో ఎన్నో మార్పులు జరిగాయి. కానీ, ప్రస్తుత విధానంలోనూ కొన్ని లోటుపాట్లు కనిపిస్తున్నాయి. వీటిని సరిదిద్దితే మరింత మంది ప్రతిభావంతుల ఎంపికకు మార్గం సుగమమవుతుం ది.ఆంగ్లేయుల జమానాలో పాలనాధికారుల కోసం ప్రారంభించిన సివిల్ పరీక్షల తీరుతెన్నులు స్వాతంత్ర్యం తరవాత చాలా మారిపోయాయి. దేశాభివృద్ధికి పాటుపడే అధికారులను తయారు చేయడం నవభారత లక్ష్యమైంది. 2010 వరకు ఈ పరీక్షలు వివిధ సబ్జెక్టుల్లో అభ్యర్థుల పరిజ్ఞానాన్ని నిగ్గుతేల్చడమే లక్ష్యంగా సాగాయి. మొదటి దశగా ప్రిలిమినరీ, ఆపై మెయిన్స్, ఇంటర్వ్యూ నిర్వహించేవారు. అభ్యర్థి ప్రతిభను బేరీజు వేయడానికి జనరల్ స్టడీస్ కంటే ఐచ్ఛికాంశాలకే(ఆప్షనల్స్‌కే) అధిక ప్రాధాన్యమిచ్చేవారు. ఈ ఆప్షనల్స్‌కూ, విశ్వవిద్యాలయ కోర్సుల సిలబస్‌కూ తేడా ఉండేది కాదు. 2011లో ఎస్.కె.ఖన్నా కమిటీ సిఫార్సుల మేరకు ప్రిలిమినరీలో ఆప్షనల్‌కు బదులు కామన్ పేపర్‌ను ప్రవేశపెట్టారు. ఒకటో ప్రశ్నపత్రంలో జనరల్ స్టడీస్, రెండో దాంట్లో క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్ కాంప్రహెన్షన్‌కు సంబంధించిన ప్రశ్నలను పొందుపరచసాగారు. రెండింటికీ సమాన వెయిటేజీ ఇచ్చి, మొత్తం మార్కుల ఆధారంగా అభ్యర్థుల ప్రతిభను నిర్ణయించేవారు. ఆప్షనల్ ప్రశ్నపత్రాన్ని తొలగించడంతో విశ్వవిద్యాలయ వ్యవస్థతో సంబంధం తెగిపోయింది.

తప్పించడమే లక్ష్యమా?

కొత్త పద్ధతిలో స్టెమ్(సైన్స్, టెక్నాలజీ, ఇంజినీరింగ్, మ్యాథ్స్) అభ్యర్థులకు రెండో పేపర్‌లో ఆధిక్యం లభించసాగింది. గణితంలో పెద్దగా ప్రవేశం లేనివారికీ, సామాజిక శాస్త్రాలను అభ్యసించినవారికీ, గ్రామీణ విద్యార్థులకూ నష్టం కలగసాగింది. దీనిపై నిరసనలు రేగడంతో ప్రభుత్వం రెండో పేపర్‌ను అర్హత పరీక్షగా పరిగణించి, అందులో వచ్చిన మార్కులను ప్రతిభకు కొలమానంగా తీసుకోవడం మానేసింది. హిందీ విద్యార్థుల ఒత్తిడితో ఆ పేపర్‌లో ఆంగ్లానికి ప్రాధాన్యమివ్వడం మానేశారు. నేడు ఒకటో పేపర్‌లో వచ్చిన మార్కులే ప్రతిభకు కొలమానాలవుతున్నాయి. సివిల్ సర్వీసు పరీక్షలకు కొత్త నమూనాను ప్రతిపాదించడానికి కేంద్రం 2012లో అరుణ్ నిగ్వేర్కర్ కమిటీని ఏర్పాటు చేసింది. 2013 నుంచి ఆ కమిటీ సిఫార్సులు అమల్లోకి వచ్చాయి. అబ్దుల్ కలాం సూచన మేరకు నైతిక విలువలు, నిజాయతీ, సహజ సామర్థ్యాలపై కొత్తగా ఒక పేపర్‌ను ప్రవేశపెట్టారు. అన్ని ఐచ్ఛికాలను ఒక పేపర్‌గా కుదించారు. ఇప్పుడు దీనిలో లోపాలు బయటపడుతున్నాయి.

కొలువులు వందల్లో... ఆశావహులు లక్షల్లో!

గత పదేళ్లలో సివిల్ సర్వీసు ఉద్యోగాలు 750–1000కి మించకపోయినా, ఆశావహులు మాత్రం లక్షల్లో ఉంటున్నారు. దాంతో ప్రిలిమ్స్- అత్యధికులను తప్పించడమే లక్ష్యంగా ఉంటోంది తప్పితే మెరికలను ఎంపిక చేసేలా లేదనే విమర్శలున్నాయి. అర్హత కోసమంటున్న రెండో పేపర్ పదోతరగతి స్థాయిలో ఉంటుందని చెబుతున్నా, అది ఏటికేడు కఠినతరమైపోతోంది. ప్రజ్ఞావంతులను ఎంపిక చేయడానికి ఉద్దేశించిన పేపర్–1లోని ప్రశ్నలు అభ్యర్థులను బురిడీ కొట్టించడానికే అన్నట్లుగా మారాయి. ఒక్కో ప్రశ్నకు జవాబివ్వడానికి చాలా సమయం పడుతోంది. ఏతావాతా ప్రస్తుత ప్రిలిమినరీ విధానం ఆశావహులకు అన్యాయం చేస్తోందనే అభిప్రాయాలు వెల్లువెత్తుతున్నాయి. ఒకట్రెండు ప్రయత్నాల తరవాత అభ్యర్థులు ప్రైవేట్ ఉద్యోగాలవైపు దృష్టి మళ్లిస్తున్నారు.

వారిలో అత్యంత ప్రతిభావంతులున్నా, ప్రిలిమినరీ విధానమే వారిని ఎంపికచేసేలా లేదు. ఇది ప్రభుత్వ యంత్రాంగానికి నష్టదాయకమే. ప్రిలిమ్స్‌తో పోలిస్తే మెయిన్స్ సమతూకంగా ఉంటున్నాయి. ఇందులో నాలుగు జనరల్ స్టడీస్ పేపర్లు, ఒక వ్యాస పరీక్ష, ఎంచుకున్న ఆప్షనల్‌లో రెండు పేపర్లు ఉంటాయి. ఒక పేపర్‌లో తక్కువ మార్కులు వచ్చినా మిగతా వాటిలో ఎక్కువ తెచ్చుకునే అవకాశముంటుంది. అయితే, జనరల్ స్టడీస్ పేపర్లలో ఎక్కువ నిడివి సమాధానాలు అవసరమయ్యే ప్రశ్నలు ఉండటం లేదనీ, కొన్ని ఆప్షనల్స్ ఎంచుకున్నవారికే విజయావకాశాలు అధికంగా ఉంటున్నాయనే విమర్శలున్నాయి. ఇంటర్వ్యూలో నగర అభ్యర్థులకు విజయావకాశాలు ఎక్కువగా ఉంటే, గ్రామీణులు వెనకబడిపోతున్నారు.

అవసరమైన మార్పులివీ...

ప్రస్తుత పరీక్ష విధానంలో లోపాలను పరిహరించి ప్రతిభావంతులు సివిల్ సర్వీసులకు ఎంపికయ్యేలా మార్పులు చేయాల్సి ఉంది. ప్రిలిమ్స్‌లో రెండు పేపర్లనూ కొలమానంగా తీసుకుంటే బాగుంటుంది. ఒక్కో పేపర్‌లో 100ప్రశ్నలు, వాటికి 200మార్కులు కేటాయించవచ్చు. రెండింటిలో వచ్చిన మార్కులను కలిపి, దాని ఆధారంగానే అభ్యర్థులను మెయిన్‌కు ఎంపిక చేయాలి. తార్కికశక్తి, గణిత సామర్థ్యాలకు(ఆప్టిట్యూడ్ ప్రశ్నలకు) ఇస్తున్న విపరీత ప్రాధాన్యాన్ని తగ్గించాలి. తద్వారా మెయిన్స్‌కు ఎంపికలో అదృష్టం పాత్రను తగ్గించవచ్చు. ప్రిలిమ్స్ పరీక్ష జరిగిన వారం రోజుల్లోనే ఆన్సర్ కీని విడుదలచేస్తే అభ్యర్థులు తమ తప్పులను తెలుసుకుని తదుపరి పరీక్షలకు సిద్ధమవుతారు. ప్రస్తుతం మెయిన్స్‌లో నాలుగు జనరల్ స్టడీస్ పేపర్లకు రెండు రోజుల్లో పరీక్షలు రాయాల్సి వస్తోంది. దీనికి బదులు నాలుగు రోజుల్లో పరీక్షలు రాసే వెసులుబాటు కల్పించాలి. జనరల్ స్టడీస్ పేపర్లలో 20 చిన్న ప్రశ్నలు అడుగుతున్నారు. వీటిని తగ్గించి వ్యాస ప్రశ్నలు జోడిస్తే అభ్యర్థుల విశ్లేషణా నైపుణ్యాల్ని తెలుసుకోవచ్చు.చాలామంది ఎక్కువ మార్కులు వస్తాయనుకున్న ఆప్షనల్స్‌ను- డిగ్రీ స్థాయిలో చదవకపోయినాసరే ఎంచుకుంటున్నారు. కొందరికే ప్రయోజనకరమైన ఈ పద్ధతిని మార్చి సమతుల్యమైన ఆప్షనల్స్ విధానాన్ని ప్రవేశపెట్టాలి. కొన్ని ఆప్షనల్స్‌కే ఆధిక్యత కొనసాగుతుంటే, వాటిని తొలగించి పరిపాలన, అధికార యంత్రాంగ విధానం, ప్రణాళికా రచనలపై రెండు పేపర్లు ప్రవేశపెట్టాలి. మెయిన్స్‌లో ఉత్తీర్ణులైనవారిని 2–4రోజుల వ్యవధిలోనే రెండు స్వతంత్ర బోర్డులు ఇంటర్వ్యూ చేయడం ఉత్తమం. మొదటి బోర్డులో ఒక అభ్యర్థికి వచ్చిన మార్కులెన్నో రెండో బోర్డుకు తెలియకూడదు. రెండు బోర్డుల మార్కుల సగటును ఇంటర్వ్యూలో విజేత ఎంపికకు పరిగణనలోకి తీసుకోవాలి. అభ్యర్థుల వయోపరిమితిని పెంచడం, ఎక్కువసార్లు పరీక్ష రాసే అవకాశం కల్పించడంవల్ల విభిన్న వర్గాలకు చెందినవారు సివిల్ సర్వీసులకు ఎంపికవుతున్నారు. ఈ పద్ధతిని ఇకపైనా కొనసాగించాలి.

# విలీనం..ప్రయోజనం శూన్యం




కరీంనగర్ : కరీంనగర్‌లో శివారు గ్రామ పంచాయతీలను విలీనం చేయడంతో ఎలాంటి ప్రయోజనం లేదని విలీన గ్రామాల (డివిజన్ల) ప్రజలు తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. ప్రజల మనోభావాలకు అనుగుణంగా అభివృద్ధి చేయాల్సిన ప్రభుత్వాలు వారికి ఆశించిన ప్రయోజనం కల్పించకపోగా పన్నుల భారం మోపుతూ ఎప్పటికప్పుడు గ్రామాలను విలీనం చేస్తూనే వస్తుంది. నగరీకరణ పేరుతో గ్రామాలను విలీనం చేస్తుండడంతో ప్రజలు తీవ్ర అభ్యంతరాలను వ్యక్తం చేస్తున్నారు.

1984 నుంచి గ్రామాల విలీనం

నాలుగు దశబ్దాల క్రితం 1984లో ఆనాటి రాంనగర్, రాంపూర్ గ్రామ పంచాయతీలను కరీంనగర్ మున్సిపాలిటీలో విలీనం చేస్తూ 32 వార్డులతో స్పెషల్ గ్రేడ్ మున్సిపాలిటీగా మార్చింది. ఇప్పటి వరకు ఆయా గ్రామ పంచాయతీలోని వార్డులు అభివృద్ధికి నోచుకోలేదు. నేటికి ఆ ప్రాంత ప్రజలు మున్సిపాలిటీ కంటే గ్రామ పంచాయతీ సేవలే ముద్దుగా ఉండేవని మున్సిపాలిటీలో విలీనంతో పన్నుల భారం పడిందని, సమస్యలు పెరిగాయంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.2005లో రెండు దశబ్దాల క్రితం మున్సిపాలిటీని కార్పొరేషన్‌గా చేసేందుకు అవసరమైన జనాభా, విస్తీర్ణం లేక పోయినప్పటికి ఆనాటి ప్రజా ప్రతినిధుల ఒత్తిళ్లతో ప్రభుత్వం నగరపాలక సంస్థగా అప్‌గ్రేడ్ చేసింది. 50డివిజన్లతో కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయడంతో నగరం శరవేగంగా అభివృద్ధి చెందుతుందని ప్రకటించారు. నగరం నలుదిశలా విస్తరిస్తూ వచ్చింది. నాటి రాంపూర్, రాంనగర్ గ్రామ పంచాయతీలోని విలీన డివిజన్లలో నేటికీ అనేక ప్రాంతాల్లో కనీస సౌకర్యాలు కల్పించలేదు.2019 జనవరిలో జరిగిన మున్సిపల్ ఎన్నికల సందర్భంగా పద్మనగర్, రేకుర్తి, ఆరపల్లి, సీతరాంపూర్, తీగలగుట్టపల్లి, వల్లంపహాడ్, అలుగునూర్, సదాశివపల్లి ఏడు గ్రామాలను కార్పోరేషన్‌లో విలీనం చేశారు. దీంతో నగరం విస్తీర్ణం జనాభా విపరీతంగా పెరిగింది. ఆయా విలీన గ్రామాల వరకు కాలనీలు విస్తరించాయి. విస్తరణకు అనుగుణంగా నిధులను విడుదల చేయకపోవడం ఉద్యోగులు, కార్మికులను నియమించకపోవ డంతో నేటికి ఈ ఏడు గ్రామాల్లోని అనేక ప్రాంతాల్లో పల్లె వాతావరణమే కనిపిస్తుంది. రోడ్లు, డ్రైనేజీలు, మురికి నీటి కాలువలు, మంచినీటి వసతి, వీది దీపాల వంటి మౌలిక వసతులు ఆశించిన మేరకు కల్పించలేదని తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. విలీనం వద్దు బాబోయ్ అంటూ ఆయా గ్రామాల ప్రజలు వ్యతిరేకించినప్పటికి వారి అభిప్రాయాలను పట్టించుకోలేదు. దీంతో ఈ ఐదేళ్లలో ఒరిగిందేమి లేదని, పన్నుల భారం, వ్యయ ప్రయాసలు చివరకు జనన మరణ ధృవీకరణ పత్రాలకు కూడా తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తుందని ఆయా ప్రాంతాల ప్రజలు ఆవేదన చెందుతున్నారు.మరోసారి రాష్ట్ర ప్రభుత్వం కొత్తపల్లి మున్సిపాలిటీతో పాటు చింతకుంట, మల్కాపూర్, లక్ష్మీపూర్, బొమ్మకల్, దుర్శేడ్, గోపాల్‌పూర్ గ్రామాలను విలీనం చేసింది. ఈ గ్రామాల ప్రజలు కూడా విలీనంతో ఉపాధి హామి పనులు కోల్పోతామని, ఇప్పటికే విలీన గ్రామాల్లో అభివృద్ధి జరగలేదని, తమ గ్రామాలను విలీనం చేయవద్దంటూ ప్రభుత్వాన్ని వేడుకున్నారు. వారి అభ్యంతరాలను పక్కన పెట్టి కార్పొరేషన్‌లో కలిపి 60 డివిజన్లను 66 డివిజన్లుగా చేశారు. దీంతో కార్పోరేషన్ విస్తీర్ణం, జనాభా గణనీయంగా పెరిగిందే కానీ, వారికి ఒరిగిందేమి లేదు.

ముదునాళ్ల ముచ్చటగా కొత్తపల్లి మున్సిపాలిటీ

కొత్తపల్లి మేజర్ గ్రామ పంచాయతీని 2020లో మున్సిపాలిటీగా అప్‌గ్రేడ్ చేశారు. దీంతో గ్రామం పట్టణంగా మారి వేగంగా అభివృద్ధి చెందుతుందని అక్కడి ప్రజలు ఎంతో ఆశపడ్డారు. మున్సిపాలిటీగా మార్చిన తరువాత ఎన్నికలు నిర్వహించి పాలక వర్గానికి ప్రత్యేకంగా నిధులు కేటాయించకపోవడంతో ఆశించిన అభివృద్ధి జరగలేదు. మరో ఐదేళ్లకైనా అభివృద్ధి జరుగుతుందని మొట్ట మొదటి పాలకవర్గ సభ్యులు, ప్రజలు ఆశించారు. ఊహించని విదంగా ఐదేళ్లకే కొత్తపల్లి మున్సిపాలిటీని రద్దు చేస్తూ కరీంనగర్ కార్పోరేషన్‌లో విలీనం చేశారు. కార్పొరేషన్‌లో విలీనం అయిన తరువాత ఆఘమేఘాలపై మున్సిపాలిటీ ఆస్తులను, రికార్డులను స్వాదీనం చేసుకున్నారే తప్ప ప్రత్యేకంగా ఇచ్చిన నిధులంటూ ఏమి లేదు. దీంతో అక్కడి ప్రజలు మున్సిపాలిటీని రద్దు చేసి కార్పొరేషన్‌లో చేర్చినందున ఇంటి పన్నులు, ఇంటి అనుమతుల ఫీజులు పెరుగుతున్నాయే తప్ప ఒరిగిందేమి లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం విలీనంపై దృష్టి సారించకుండా అభివృద్ధిపై దృష్టి పెట్టాలని కోరుతున్నారు.

ప్రత్యేక నిధులు కేటాయిస్తేనే..

కార్పోరేషన్ పరిధిని పెంచుతూ గ్రామాలను విలీనం చేస్తున్న ప్రభుత్వం ప్రత్యేక నిధులను కేటాయించాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు. ఎన్నికలకు ముందే ప్రత్యేక అధికారి పాలనలో విలీన డివిజన్లు, శివారు గ్రామాలకు ప్రత్యేక నిధులు కేటాయించాలని డిమాండ్ చేస్తున్నారు.

# గులాబీ సంస్థాగతం ఊసేది? డిజిటల్ సభ్యత్వాలని ఇప్పటికి రెండు నెలలు!

హైదరాబాద్, బీఆర్ఎస్ పార్టీలో సంస్థాగత ఎన్నికల నిర్వహణ ఎప్పుడు చేపడుతారన్న అంశంపై గులాబీ కార్యకర్తలు అంతర్గతంగా చర్చించుకుంటున్నారు. ఓ వైపు తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో సంస్థాగత ఎన్నికల సందడి కొనసాగుతున్నది. పీసీసీ కమిటీలను పూర్తి చేసుకున్న ఆ పార్టీ.. జిల్లా, బ్లాక్, మండల, గ్రామస్థాయి కమిటీల ఏర్పాటులో నిమగ్నమైంది. ఇందుకోసం ఇప్పటికే ఉమ్మడి జిల్లాల వారీగా ఇన్‌చార్జ్‌లను సైతం నియమించింది. అటు బీజేపీ సంస్థాగత ఎన్నికల ప్రక్రియలో బూత్, గ్రామ, మండల, జిల్లా కమిటీల ఎన్నికతో పాటు రాష్ట్ర పార్టీ అధ్యక్ష ఎంపిక కూడా పూర్తి చేసుకుంది. ఈ నెలలో పూర్తి స్థాయి రాష్ట్ర కమిటీ ఏర్పాటుకు కమలనాథులు కసరత్తు చేస్తున్నారు. రాష్ట్రంలోని మూడు ప్రధాన రాజకీయ పక్షాలైన కాంగ్రెస్, బీజేపీల సంస్థాగత ఎన్నిక ప్రక్రియ తుది దశకు చేరుకోగా.. బీఆర్ఎస్‌లో మాత్రం సంస్థాగత ఎన్నికల ఊసు వినబడకపోవడం రాజకీయ విశ్లేషకులను సైతం అశ్చర్యపరుస్తున్నది. ప్రాంతీయ పార్టీ.. అందునా కుటుంబ ఆధిపత్యంలోని పార్టీగా ఉన్న బీఆరెస్‌లో సంస్థాగత ఎన్నికల వ్యవహారంపై ప్రశ్నించడం కాదు సరికదా.. కనీసం ప్రస్తావన చేసే సాహసానికీ ఎవరూ పూనుకోని నేపథ్యంలో కేసీఆర్ కుటుంబం ఏక నాయకత్వమే చెల్లుబాటు అవుతున్నదని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. సంస్థాగత నిర్మాణం లేకుండా పార్టీని ఎంతకాలం నడిపిస్తారన్న ప్రశ్న క్యాడర్ నుంచి కూడా వినిపిస్తున్నది. రాష్ట్రంలో అధికారం కోల్పోయి ఏడాదిన్నర గడిచినా.. పార్లమెంటు ఎన్నికల్లో ఒక్కటి కూడా గెలుచుకోకపోయినా.. ఇంకా పార్టీ నిర్మాణంపై అధినాయకత్వం దృష్టి సారించకపోవడం చర్చనీయాంశంగా మారింది. పార్టీ విలీనం ప్రతిపాదనలు తెచ్చారన్న కేసీఆర్ కూతురు కవిత మాటలను ప్రస్తావిస్తున్నకొందరు.. వేరొక పార్టీలో విలీనమయ్యేదానికి ఇంక సంస్థాగత నిర్మాణం ఎందుకనుకున్నారా? అన్న సెటైర్లు కొందరి నుంచి వెలువడుతున్నాయి.

మేనెల మొదటి వారంలోనే అంటూ ఆర్భాటం

గత ఏప్రిల్ 27న బీఆర్ఎస్ రజతోత్సవ వేడుకను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆ సభకు జనసమీకరణ సన్నాహక సమావేశాలు ఏర్పాటు చేశారు. క్యాడర్‌లో జోష్ నింపేందుకు ప్రయత్నించిన ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్.. రజతోత్సవ సభ ముగిశాక మే మ్నెదటి వారం నుంచి సభ్యత్వం నమోదు చేపడుతామని ప్రకటించారు. సభ్యత్వాలు కూడా డిజిటల్ రూపంలో ఉంటాయని తెలిపారు. గ్రామ, మండల, జిల్లా కమిటీలు సహా అనుబంధ సంఘాల కమిటీలను కూడా ఏర్పాటు చేస్తామని చెప్పారు. అక్టోబర్‌లో రాష్ట్ర పార్టీ అధ్యక్షుడి ఎన్నిక ఉంటుందని పేర్కొన్నారు. కార్యకర్త కేంద్రంగా పార్టీ నిర్మాణం జరుగుతుందని గొప్పగా చెప్పారు. కమిటీల ఏర్పాటు తర్వాత జిల్లాల వారీగా శిక్షణా తరగతులు నిర్వహిస్తామని కూడా చెప్పారు. సంస్థాగత ఎన్నికల ప్రక్రియ పూర్తయితే కనీసం పార్టీ పదవులైనా దక్కుతాయన్న ఆశావహులలో కేటీఆర్ ప్రకటన ఆశలు రేపింది. కానీ రజతోత్సవ సభ ముగిసిపోయి రెండున్నర నెలలు గడిచిపోయినా మళ్లీ కేటీఆర్ నోటి నుంచి పార్టీ సంస్థాగత ఎన్నికల



ఊసు వినిపించకపోవడంతో వారంతా ఇంకెప్పుడా? అని ఎదురుచూస్తున్నారు.

గ్రామం నుంచి రాష్ట్ర కమిటీ దాక కార్యవర్గాలు ఖాళీ

ఏ రాజకీయ పార్టీ మనుగడకైన సైద్ధాంతిక పునాది, సంస్థాగత నిర్మాణం కీలకం. బీఆర్ఎస్‌కు సైద్ధాంతిక పునాది తెలంగాణ నినాదమే. తెలంగాణ అభివృద్ధి, దాని హక్కుల కోసమే పోరాడుతున్నానని చెబుతూ ఉంటుంది. బీఆర్ఎస్‌గా పేరు మార్చుకున్న పిదప పార్టీలో తెలంగాణ ఆత్మ కొరవడిందన్న విమర్శలు వచ్చాయి. ఇక సంస్థాగతం ప్రక్రియ చూస్తే ప్రత్యేక రాష్ట్ర ఉద్యమ కాలంలో సక్రమంగానే సాగిన గ్రామ, మండల, జిల్లా, రాష్ట్ర కమిటీల ఎన్నికలు పార్టీ అధికారంలోకి వచ్చాక గాడి తప్పాయి. పార్టీ రాష్ట్ర కమిటీని చివరి సారిగా 2017లో ప్రకటించారు. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో రెండోసారి అధికారంలోకి వచ్చాక సంస్థాగత ఎన్నికల ప్రక్రియను కేసీఆర్ పూర్తిగా నిర్లక్ష్యం చేశారన్న విమర్శలు ఉన్నాయి. ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్‌చార్జీలతోనే పార్టీని నడిపిస్తున్నారు. మధ్యలో 2021లో గ్రామ, మండల కమిటీలను వేశారు. 2022లో 33జిల్లాలకు జిల్లా అధ్యక్షులను ప్రకటించినప్పటికి జిల్లా కార్యవర్గాలు.. అనుబంధ కమిటీల నిర్మాణాలను విస్మరించారు. ఇక అప్పటి నుంచి సంస్థాగత ఎన్నికల నిర్వహణ కోసం గులాబీ క్యాడర్ ఎదురుచూస్తున్నది. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌ల పెత్తనం ఇష్టంలేని వారంతా వారి గెలుపు కోసం పనిచేయకపోవడం కూడా పార్టీ ఓటమికి ఒక కారణమన్న అభిప్రాయాలు ఉన్నాయి. ఆ ధోరణి పార్లమెంటు ఎన్నికల్లో మరింత పెరిగింది. అధికారం కోల్పోయాకైనా ఆత్మవిమర్శ.. అంతర్మథనంతో పార్టీ ప్రక్షాళన.. పునర్నిర్మాణం చేస్తారనుకున్న వారికి ఎప్పటిలాగే నిరాశే ఎదురవుతోందని పార్టీ వర్గాలు వాపోతున్నాయి. పార్టీ పదవులైనా లేకుండా ఖర్చులు పెట్టుకుని పార్టీని నడిపించడం ఎందుకన్న స్తబ్దత క్యాడర్‌ను ఆవహించిందని కొందరు నాయకులు ప్రైవేట్ సంభాషణల్లో చెబుతున్నారు. ప్రస్తుతం స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న క్రమంలో బీఆర్ఎస్ అధిష్ఠానం పార్టీ సంస్థాగత పదవులను భర్తీ చేస్తుందా? లేక స్థానిక ఎన్నికలు ముగిశాకే నిర్వహిస్తారా అన్న గందరగోళం పార్టీ క్యాడర్‌లో నెలకొంది.

# ఆంధ్రప్రదేశ్ బ్రాండ్ దెబ్బ తీసేలా కుట్రలు

అమరావతి,ఆంధ్రప్రదేశ్ బ్రాండ్ దెబ్బ తీసేలా వివిధ సంస్థలకు ఈ మెయిల్స్ పెట్టడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సీరియస్ అయ్యారు. పెట్టుబడులు అడ్డుకునేలా వైసీపీ చేస్తున్న కుట్రలపై విచారణ చేయిస్తామని సీఎం ప్రకటించారు. బుధవారం నాడు అమరావతిలో రాష్ట్ర మంత్రివర్గ సమావేశం జరిగింది.

ఈ సమావేశంలో వైసీపీ నేతలు రాష్ట్ర ప్రభుత్వాన్ని బద్నాం చేస్తూ.. పెట్టుబడులు అడ్డుకునేలా ఆయా సంస్థకు మెయిల్స్ చేస్తున్నారని మంత్రి పయ్యావుల కేశవ్ ప్రస్తావించారు. దీనిపై సీఎం చంద్రబాబు తీవ్రంగా స్పందించారు. ఏపీఎండీసీ జారీ చేసిన బాండ్లల్లో పెట్టుబడులు పెట్టొ–ద్దంటూ ఏకంగా 200 దేశ, విదేశీ కంపెనీలకు తప్పుడు ఈ మెయిళ్లు పెట్టారని ఆర్థిక మంత్రి పయ్యావుల సీఎం దృష్టికి తీసుకెళ్లారు. వైసీపీనే తమ పార్టీ సానుభూతిపరులతో ఈ మెయిళ్లు పెట్టించిందని సీఎంకు ఆధారాలు చూపించారు పయ్యావుల. తప్పులు చేసి.. ఆ తప్పులను ప్రత్యర్థుల మీదకు నెట్టేయడమనే కుట్రలను మొదటి నుంచి వైసీపీ అమలు చేస్తూనే ఉందన్నారు సీఎం. నిధులు రాకుండా తెర వెనుక అడ్డుకోవడం.. పథకాలు అమలు చేయడం లేదని ప్రజల్లో దుష్ప్రచారం చేయడం ఆ పార్టీకి అలవాటుగా మారిందని సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి విషయాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని మంత్రులకు ముఖ్యమంత్రి సూచించారు. రాష్ట్ర ప్రతిష్టను దెబ్బతీసేలా 200 కంపెనీలకు ఈ మెయిళ్లు పెట్టడాన్ని సీరియస్‌గా తీసుకోవాలని పలువురు మంత్రులు కోరారు. దీనికి స్పందించిన సీఎం.. ఏపీ బ్రాండ్ దెబ్బ తీసేలా ఈ మెయిళ్లు పెట్టిన అంశంపై విచారణకు ఆదేశిస్తామన్నారు. మామిడి రైతుల విషయంలోనూ వైసీపీ ఇదే విధంగా తప్పుడు అంశాలను దుష్ప్రచారం చేస్తోందన్నా సీఎం. అమరావతికి నిధులు రాకుండా తప్పుడు ఫిర్యాదులు చేసిందని ఈ సందర్భంగా పలువురు మంత్రులు గుర్తు చేశారు.

# నైపుణ్యాలు ఉంటున్నా..ఆవిష్కరణలు ఏవీ

న్యూఢిల్లీ,దేశీయ విద్యా వ్యవస్థలో మార్పులు తీసుకురావాల్సిన అసరముందని గతంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేసిన వ్యాఖ్యలు ప్రస్తుత విద్యావిధానానికి అద్దం పడుతున్నాయి. ఒకప్పుడు భారతీయ విద్యా ప్రపంచానికి వెలుగుదివ్వెగా ఉండేది. విద్యార్థులను సర్వతోముఖాభివృద్ధి చేసేలా శిక్షణ ఉండేది. కేవలం చదువలే గాకుండా అన్నిరంగాల్లో ఆరితేరేలా చేసేది. గురుకుల విద్యా విధానంలో అలాంటి అద్భుతాలు ఉండేవి. ఆనాడే అందరికీ ఒకే తరహా విద్యావిధానం అమల్లో ఉండేది. నేటి విద్యావిధానంలో మన నైపుణ్యాలు కానరావడం లేదు. సాంకేతికంగా బలంగా ఉంటున్నా ఎందుకనో అద్భుతాలు సాధించడం లేదు. ఐఐటిలు,ఐఐఎంల నుంచి వస్తున్న విద్యార్థుల్లో నైపుణ్యాలు ఉంటున్నా, ఆవిష్కరణలు రావడం లేదు. ప్రతిదానీకి మనం విదేశీ నైపుణ్యాలపై ఆధారపడుతున్నాం. బ్రిటిషర్ల పాలన మొదలయ్యాక మన గురుకులాలను పాతరేశారు. మెకాలే తరహా విద్యావిధానం పట్టుకుని మనం ఇంకా పాకులాడడం వల్ల విద్యార్థుల్లో నైపుణ్యం పెరగడం లేదు. దీనికితోడు విద్యార్థులను మానసిక ఆందోళనకు గురి చేస్తోంది. ఒత్తి పరీక్షల్లో పడి విద్యార్థులు అసువులు బాస్తున్నారు.ఇదే విషయాన్ని ప్రధాని సహా మేధావులు కూడా అంగీకరిస్తున్నారు. అయితే దీనిని మార్చే ప్రక్రియను చేపట్టడం ద్వారా భారతీయ విద్యను అంతర్జాతీ స్థాయిలో పోటీపడేలా చేయాలి. బ్రిటీష్ వాళ్లు తమ అవసరాలను తీర్చుకోవడానికి అనుగుణంగా బానిస వర్గాన్ని సృష్టించే విద్యా విధానాన్ని దేశంలో అమలు చేశారు. జాతీయ విద్యా విధానం అమలుకు సంబంధించి జరుగుతున్న ప్రయత్నాలను వేగవంతం చేయాలి. కేవలం డిగ్రీ పట్టాలను అందిచడమే కాకుండా దేశాన్ని ముందుకు నడిపే మానవ వనరులను అదించేలా విద్యా వ్యవస్థ ఉండాల్సి అవసరం గుర్తించాలి. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత విద్యా వ్యవస్థలో కొన్ని మార్పులు జరిగాయి. అయితే ఇంకా చాలా మార్పులు చేయాల్సిన అవసరముంది. ఇప్పుడు పిల్లలంతా ఇతరులపై పోటీ పడేందుకు గూగుల్‌ను ఆశ్రయిస్తున్నారు. ప్రతిదీ గూగుల్‌లో సర్చ్ చేయడం అలవాటు చేసుకున్నారు. శారీరక శ్రమతో పాటు మానసిక ధృఢత్వాన్ని ప్రస్తుత విద్యావిధానంలో అమలు కావడం లేదు. మన విద్యా ప్రాంగణాలలో అలాంటి పిల్లలకు అవసరమైన వాతావరణం కల్పించాల్సి ఉంది. ఎన్ఇపి ద్వారా భారతీయ భాషల్లో విద్యనభ్యసించేందుకు తలుపులు తెరుచుకోవాలి. ప్రపంచ విద్యాభ్యాస గమ్యస్థానంగా భారత్ ఎదిగేలా చేయాలి. ఎంతసేపూ మనం విదేశాలకు వెళ్లకుండా మనవద్దకే వచ్చేలా చేయగలగాలి. అప్పట్లో వలస పాలకుల సొంత అవసరాలు తీర్చుకోవడమే ఆ విద్యా వ్యవస్థ లక్ష్యంగా మారింది. ఇప్పటికీ చాలా వరకు మార్పు లేకుండానే అది కొనసాగుతోంది. విద్యావ్యవస్థ అంటే కేవలం డిగ్రీ హోల్డర్లను ఉత్పత్తి చేయడమే కాదు. దేశాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు అవసరమైన మానవ వనరులను అందించాలన్న లక్ష్యం కావాలి.డిగ్రీల కోసం కాకుండా, భవిష్యత్ వర్క్‌ఫోర్స్‌గా తమను తాము రూపొందించుకునేందుకు యువత సిద్ధం కావాల్సి ఉంది. విద్యా వ్యవస్థను సంకుచిత ఆలోచనల నుంచి బయటికి తీసుకురావాలి. అప్పుడే మన లక్ష్యం నెరవేరగలదు. అందుకు మానవవనరులను అభివృద్ధి చేసే విద్యావిధానం రావాల్సి ఉంది. చదువు ఏదయినా స్వశక్తితో నిలబడగలిగేలా పౌరులను తీర్చిదిద్దగలగాలి.

# కార్పోరేట్ కంపెనీలకు దాసోహం

చీరాల, కార్మికులను బానిసలుగా మార్చి వారి హక్కులను హరించి కార్పొరేట్ కంపెనీ యజమానులకు లాభాలు చేకూర్చేందుకే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు లేబర్ కోడ్స్ చట్టాలను అమల్లోకి తీసుకు వస్తున్నాయని, వీటిని కార్మికులు అందరూ ఐక్యంగా ఉద్యమించి అడ్డుకోవాలని ఏపీ ఐ ఎల్ టి డి ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే ధనలక్ష్మి అన్నారు. లేబర్ కోడ్స్ ను వ్యతిరేకిస్తూ కార్మికుల హక్కులను కాపాడాలని దేశవ్యాప్తంగా చేపట్టిన సార్వత్రిక సమ్మెలో భాగంగా బుధవారం చేపట్టిన ఏపీ ఫెడరేషన్ సిఐటియు, టి ఎన్ టి యు సి, ఐఎన్ టియుసి, వై ఎస్ ఆర్ టియుసి నాలుగు యూనియన్లు ఐక్యంగా స్వచ్ఛందంగా కలసి సమ్మెలో పాల్గొని చీరాల ఐటిసి వద్ద చేపట్టిన సమ్మెను విజయవంతం చేశారు. కార్మికులు సమ్మె ప్రభావంతో చీరాలలో ఐటిసి కంపెనీ మూతపడింది. ఈ సందర్భంగా ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధనలక్ష్మి, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి మంజూందర్ లు మాట్లాడుతూ కార్మికులను బానిసలుగా మార్చేందుకు లేబర్ కోర్సు అమల్లోకి కేంద్ర ప్రభుత్వం తీసుకువస్తుంది అన్నారు. కార్మికులకు ఉన్న 44 చట్టాలను హరించి వాటిని నాలుగు చట్టాలుగా మార్చారు అన్నారు. యజమానులకు లాభాలు కలిగించాలని ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం లేబర్ కోడ్స్ అమల్లోకి తీసుకువస్తుందని ఇలాంటి పరిస్థితుల నేపథ్యంలో కార్మికులందరూ ఐక్యంగా కలిసి పోరాటాలు చేయాలన్నారు. వంద సంవత్సరాల క్రితం కార్మిక సంఘాలు లేకపోయినప్పటికీ సమ్మె హక్కుతోపాటు- ఎనిమిది గంటల పని దినం సాధించగలిగాం అని అయితే నేడు కేంద్ర బీజేపీ ప్రభుత్వం కార్మికులకు వ్యతిరేకంగా లేబర్ కోడ్లను తీసుకువచ్చింది అని అన్నారు. ఈ కోడ్ల అమలుతో కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న హక్కులన్నీ కోల్పోతారు అన్నారు. స్వాతంత్ర్యం రాకముందే కార్మికులు విదేశీ పాలనకు వ్యతిరేకంగా పోరాడి ప్రాణ త్యాగాలు చేశారు అన్నారు. లేబర్ కోడ్స్ చట్టాలను చీకట్లో తీసుకువచ్చిన మోడీ ప్రభుత్వానికి కార్మికుల జీవితం విలువ లేనిది అని అన్నారు.కనీస వేతన చట్టం చేయని ఈ ప్రభుత్వం ప్రస్తుతం ఎనిమిది గంటల పని సమయాన్ని 12 గంటలుగా పెంచేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తోందని విమర్శించారు. అనంతరం ఐటిసి వద్ద కార్మికులు ర్యాలీ నిర్వహించారు.అదేవిధంగా చీరాల మున్సిపల్ కార్యాలయం వద్ద కార్మికులు సమ్మెలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎం వసంతరావు, ఏపీ ఫెడరేషన్ సిఐటియు,టిఎన్ టియుసి,ఐఎన్ టియుసి,వై ఎస్ ఆర్ టియుసి నాలుగు యూనియన్లు అధ్యక్ష కార్యదర్శులు నాయకులు పాల్గొన్నారు.

## ఎసిబి వలలో మహిళా అధికారి

హైదరాబాద్, రాష్ట్రంలో ఏసీబీ దూకుడు పెంచింది. వేలకు వేలు జీతాలు వస్తోన్న అడ్డదారుల్లో లంచాలు తీసుకుంటున్న అవినీతి అధికారుల భరతం పడుతోంది. ఈ క్రమంలోనే ఏసీబీ అధికారులకు మరో అవినీతి అధికారి చిక్కారు. పని మీద వచ్చిన ఓ వ్యక్తి నుంచి లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. మాదాపూర్ సర్కిల్ డిప్యూటీ స్టేట్ టాక్స్ ఆఫీసర్‌గా పని చేస్తోన్న సుధా ఓ కంపెనీకు సంబంధించిన జీఎస్టీ రిజిస్ట్రేషన్ ప్రాసెస్ చేయడానికి వచ్చిన వ్యక్తిని రూ.8 వేలు లంచం డిమాండ్ చేసింది. దీంతో బాధితుడు ఏసీబీని ఆశ్రయించాడు. ఈ మేరకు రంగంలోకి దిగిన ఏసీబీ అధికారులు హైదరాబాద్ నాంపల్లిలోని గగన్ విహార్‌లో సదరు వ్యక్తి నుంచి లంచం తీసుకుంటుండగా సుధాను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. అనంతరం గగన్ విహార్‌లో తనిఖీలు చేశారు. నిందితురాలు సుధాపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు. ఇటీవల ఏసీబీకి చిక్కుతున్న వారిలో ఎక్కువగా మహిళా ఆఫీసర్లు ఉండటం గమనార్హం.

## తొలి అడుగులో..సమస్యల వెల్లువ

అమరావతి,రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాదైన సందర్భంగా చేపట్టిన తొలి అడుగు కార్యక్రమంలో సమస్యలు వెల్లువెత్తుతున్నాయి. ప్రజలు పుంఖానుపుంఖాలుగా సమస్యలను ప్రస్తావిస్తున్నారు. ఇవన్నీ కూడా పరిష్కరించదగ్గవే. అయితే ఏ మేరకుచిత్తశుద్దితో ముందుకు వెళతారన్నది ముఖ్యం. ఇటీవల వారసత్వ మార్పిడి విషయంలో వచ్చిన దరఖాస్తులే ఇందుకు నిరదర్శనం. ఈ సమస్య పరిష్కారం కోసం ప్రభుత్వం సక్సెసేషన్ కార్యక్రమం చేపట్టబోతున్నది. ఇందులో వంద రూపాయలకే తండ్రి నుంచి సంక్రమించిన హక్కులకు పట్టా లభించబోతున్నది. అలాగే ఇల్లు తదితర సమస్యలుకూడా ఇలాగే ఉన్నాయి. వీటిని కూడా పరిష్కరించాలని కోరుతున్నారు . సమస్యలు పరిష్కరించకుంటే వచ్చే స్థానిక ఎన్నికల్లో తీవ్రప్రభావం చూపగలదు. దీనిని దృష్టిలో ఉంచుకునే టిడిపి అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి తొలి అడుగు కార్యక్రమాన్ని రూపొందించారని చెబుతున్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానంగా ఇళ్లు, ఇంటి స్థలాలు, తాగునీరు, వైద్యం, రోడ్లు, వ్యవసాయానికి సాయం వంటి అంశాలపైనే ఎక్కువగా వినతులు ఉన్నట్లు- నియోజకవర్గ ఇన్చార్జీలు చెబుతున్నారు. గైర్హాజరుకు అవకాశం లేకుండా ఇంటింటికీ నేతలు, కార్యకర్తలు వెళ్లాల్సిన సమయంలో ఎవరూ గైర్హాజరు కాకుండా సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తున్నారు. ప్రతి ఇంటికీ ఒక లోకేషన్ చొప్పున ఫీడ్ చేసిన ట్యాబ్లను నేతలకు ఇస్తున్నారు. ఒక ఇంటి పర్యటన పూర్తయిన తరువాతే మరో ఇంటి వివరాలు ట్యాబ్లో కనిపించేలా రూపకల్పల చేయడం విశేషం. అలాగే ఒక్కో ఇంటికి మూడు నిముషాల సమయం ఇస్తున్నారని, రోజుకు కనీసం 30 ఇళ్లకు వెళ్లేలా కార్యక్రమాన్ని రూపొందించారని తెలిసింది. స్థానిక ఎన్నికలను దృష్టిలో ఉంచుకునే ప్రతి ఎంఎల్ఎను ఇంటింటికి వెళ్లాలని ముఖ్యమంత్రి నిర్దేశిరచారని చెబుతున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా మంత్రులతో పాటు శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు క్షేత్రస్థాయికి వెళ్లాలని చంద్రబాబు ఆదేశించిన సంగతి తెలిసిందే. దీనికోసం పలువురు పార్టీ నేతలకు కూడా నియోజకవర్గ ఇన్చార్జ్ బాధ్యతలను అప్పగించారు. ప్రజల నుంచి వచ్చిన వినతులను, ఆ కుటు-ంబంలోని సభ్యుల ఫోటోలతో సహా ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన డాష్బోర్డులో అవ÷-లోడ్ చేయాలని సిఎం సూచించారు. అయితే, ఈ కార్యక్రమం ప్రారంభమైనప్పటి నుండి ప్రజల నుండి వినతుల వర్షం కురుస్తోందని టిడిపి నాయకులు చెబుతున్నారు. వివిధ సమస్యలపై ప్రజలు వినతలు పెద్ద సంఖ్యలో అందిస్తుడటం టిడిపి నేతలకు కొంత ఇబ్బందికరంగా మారింది. స్థానిక ఎన్నికలు జరిగేలోగా వీటిని పరిష్కరించకపోతే, వినతులు ఇచ్చిన వారే మరో రకంగా స్పందించే అవకాశం ఉంటుందన్న అభిప్రాయాన్ని వీరు వ్యక్తం చేస్తున్నారు. వాస్తవానికి వచ్చే ఏడాది ఆరంభంలోనే పంచాయితీలు, మండల పరిషత్, గ్రామీణ, పట్టణ స్థానిక సంస్థలకు ఎన్నికలు జరగాల్సి ఉంది. 2021లో ఈ విభాగాలకు ఎన్నికలు జరగ్గా, తిరిగి 2026 ప్రారంభంలో ఎన్నికలు నిర్వహించాల్సి ఉంటుంది.


## ఐదుగురు నిర్వాహకుల అరెస్ట్

హైదరాబాద్, కల్తీ కల్లు కేసులో ఐదుగురు నిర్వాహకులను బాలానగర్ ఎక్సైజ్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కల్లు కాంపౌండ్లు నిర్వహిస్తున్న నగేశ్ గౌడ్, బి. శ్రీనివాస్ గౌడ్, టి. శ్రీనివాస్ గౌడ్, టి.కుమార్ గౌడ్, తీగల రమేశ్పై కేసు నమోదు చేసి విచారిస్తున్నారు. నిర్వాహకులకు సంబంధించిన ఐదు షాపులను పోలీసులు సీజ్ చేశారు. మొత్తం 600 లీటర్ల కల్లు స్వాధీనం చేసుకున్నారు. కల్లు కాంపౌండ్లో మంగళవారం కల్తీ కల్లు తాగి 19 మంది అస్వస్థతకు గురైన విషయం తెలిసిందే. ఈ ఘటనలో ఇద్దరు మృతిచెందారు. బుధవారం గాంధీ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ సీతారాం (47) అనే వ్యక్తి మృతి చెందగా.. ఓ ప్రైవేటు- ఆస్పత్రిలో స్వరూప అనే మహిళ ప్రాణాలు విడిచారు. అంత్యక్రియల కోసం ఆమె మృతదేహాన్ని తీసుకెళ్తుండగా మార్గమధ్యలోనే పోలీసులు అడ్డుకున్నారు. కల్తీ కల్లు తాగి చనిపోయినట్లు- తేలడంతో పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు. మరో 15 మంది పంజాగుట్ట నిమ్స్లో చికిత్స పొందుతున్నారు. కల్తీకల్లు ఘటనలో గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సీతారాం (47) బుధవారం ప్రాణాలు విడిచాడు. వనపర్తి జిల్లా మదిగట్ల గ్రామానికి చెందిన సీతారాం, అనిత దంపతులకు ఇద్దరు పిల్లలు ఉన్నారు. తొమ్మిదేళ్ల క్రితం బతుకుదెరువు కోసం హైదరాబాద్ వచ్చి హైదర్నగర్లో ఉంటూ సీతారాం మేస్త్రీగ్రా పని చేస్తున్నాడు. కల్తీ కల్లు తాగి మృతి చెందిన వారి కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం రూ.కోటి పరిహారం ఇవ్వాలని భాజపా ఎంపీ ఈటల రాజేందర్ డిమాండ్ చేశారు. ప్రభుత్వం నిజాలు దాచాలని చూస్తోందని ఆరోపించారు. ఈ ఘటనలో ఇవాళ ఒకరు, నిన్న ఇద్దరు.. మొత్తం ముగ్గురు చనిపోయినట్లు- సమాచారం ఉందని చెప్పారు. కల్తీ కల్లు ఎప్పటి నుంచి అమ్మారు ఎంతమంది తాగారు అనే పూర్తి సమాచారాన్ని ప్రభుత్వం సేకరించాలన్నారు. బాధితులు 20 మంది కంటే ఎక్కువ ఉండే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఇప్పుడిప్పుడే మరికొందరు ఆసుపత్రిలో చేరుతున్నారని వివరించారు.

## ఛీ కొట్టినట్టేనా?

అమరావతి,వైసీపీ నేత, మాజీ మంత్రి నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి ఇంటిని కొంతమంది ధ్వంసం చేశారు. ఇంట్లో కనపడిన వస్తువుని కనపడినట్టు విరగ్గొట్టారు. చివరకు కారుని కూడా తిరగతిప్పి అవతలపడేశారు. ఇటీవల కాలంలో ఏపీలో ఎవరి ఇంటి మీద కూడా ఈ స్థాయిలో దాడి జరగలేదంటే అతిశయోక్తి కాదు. అయితే ఈ ఘటనపై వైసీపీ నేతల్లో స్పందన అంతంతమాత్రంగానే ఉంది. సాక్షాత్తూ జగన్ కూడా నేరుగా స్పందించలేదు. నల్లపురెడ్డికి ఫోన్ చేసి దాడి ఘటన వివరాలు అడిగి తెలుసుకున్నారని సాక్షి మీడియాలో వార్తలిచ్చారు కానీ, జగన్ ఆ దాడిని ఖండించారని, రెడ్ బుక్ పేరెత్తి కూటమి పాలనను విమర్శించారని కూడా ఎక్కడా లేదు. పోనీ జగన్ ఏమైనా అజ్ఞాతంలో ఉన్నారా అంటే అదీ కాదు. ఆయన ఇడుపులపాయలో వైఎస్ఆర్ జయంతి కార్యక్రమంలో పాల్గొన్నారు. మీడియాకు దగ్గరగానే ఉన్నారు. కానీ నల్లపురెడ్డి గొడవపై ఆయన స్పందించలేదు. కారణం ఒక్కటే. అక్కడ ప్రసన్న చేసిన తప్పు స్పష్టంగా కనపడుతోంది. ప్రసన్న వ్యాఖ్యలకు అది కరెక్ట్ సమాధానం అని సోషల్ మీడియా హోరెత్తిపోతోంది. ఇలాంటి టైమ్ లో ప్రసన్న కుమార్ రెడ్డికి మద్దతుగా జగన్ మాట్లాడి ఉంటే కచ్చితంగా ఆ తప్పుని ఆయన సపోర్ట్ చేసినట్టవుతుంది. అందుకే జగన్ సైలెంట్ అయ్యారు. ప్రసన్న నీఛపు వ్యాఖ్యల్ని పరోక్షంగా తప్పుబట్టారు.కూటమి అధికారంలోకి వచ్చాక ఎక్కడ ఏ దాడి జరిగినా దాన్ని రెడ్ బుక్ కి లింక్ పెడుతూ మాట్లాడేవారు. వైసీపీ నేతలపై ఎవరు దాడి చేసినా, అది కూటమి ప్రోద్బలంతో జరిగిందేనని విమర్శించేవారు. కానీ మాజీ మంత్రి ఇంటిపై జరిగిన దాడి విషయంలో మాత్రం జగన్ ఇంకా నోరు తెరవకపోవడం ఇక్కడ విశేషం. పొరపాటున నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డిని జగన్ సమర్థిస్తూ మాట్లాడితే జనంలో తీవ్ర వ్యతిరేకత వస్తుందని ఆయనకు అర్థమైంది. ఇప్పటికే అమరావతి మహిళల విషయంలో తప్పుడు వ్యాఖ్యలు వైసీపీకి తిప్పలు తెచ్చాయి. ఆ తర్వాత కవర్ చేసుకోలేక నానా తంటాలు పడ్డారు. ఇప్పుడు మరోసారి మహిళను, స్వయానా మహిళా ఎమ్మెల్యేను కించపరిచేలా మాట్లాడారు వైసీపీ నేత. దీంతో ఆ వ్యాఖ్యలను సమర్థించేందుకు ఎవరూ సాహసించట్లేదు.

# బాబును వెంటాడుతున్న జగన్ ఫోబియా!



అమరావతి,ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడిని వైఎస్ జగన్ అనే ఫోబియా వెంటాడుతోంది. అపరిమితమైన అధికారాన్ని దక్కించుకున్న కూటమి ప్రభుత్వానికి నాయకత్వం వహిస్తున్న చంద్రబాబునాయుడు చక్కగా చీకూచింతా లేకుండా పరిపాలన సాగించాల్సి వుంది. కానీ పరిపాలనపై కంటే జగన్పై ఎక్కువ దృష్టి పెట్టి, ఆయన గురించే ఎక్కువ చింతిస్తున్నట్టు బాబు తీరు చూస్తుంటే అర్థమవుతోంది.తాజాగా కేబినెట్ సమావేశంలో కూడా మంత్రులపై చంద్రబాబు చిర్రుబుర్రుఆయనలోని అసహనాన్ని తెలియజేస్తోంది. వైసీపీపై ఎందుకు విమర్శలు చేయడం లేదని ప్రశ్నించడంతో పాటు %ొ%మీ సమస్య ఏంటని మంత్రుల్ని చంద్రబాబు నిలదీశారు. ఒకవైపు ప్రభుత్వంపై వైసీపీ వ్యతిరేక ప్రచారం చేస్తుంటే, ఎందుకు తిప్పికొట్టడం లేదని చంద్రబాబు మంత్రుల్ని ప్రశ్నించారు. ఇప్పటికీ 50 శాతం మంది మంత్రులు తమ శాఖల ద్వారా చేస్తున్న మంచిపనుల్ని ప్రజల్లోకి తీసుకెళ్లలేదని చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. మంచిని ప్రజలకు చెప్పలేరా? అని ప్రశ్నించడంతో పాటు మీ పనితీరు బాగాలేదని ఆయన నిష్టూరమాడారు.నిజానికి చంద్రబాబు తీరుకు ఇది విరుద్ధం. తన వాళ్లను పరుషంగా మాట్లాడ్డం చంద్రబాబు స్వభావానికి విరుద్ధమని టీడీపీ నాయకులు అంటుంటారు. అయితే క్షేత్రస్థాయిలో వైసీపీకి పెరుగుతున్న ఆదరణ, ఇదే సందర్భంలో ప్రభుత్వానికి గ్రాఫ్ తగ్గుతుందన్న సంకేతాలు రావడం వల్లే, బాబులో ఎన్నడూ లేని అసహనం కనిపిస్తోందని అంటున్నారు. ఆవేశంలో సహచరుల్ని ఒక మాట అనడం, నిర్ణయాలు తీసుకోవడం ఎంత మాత్రం సరైంది కాదు.ఇక్కడే బాబు రాంగ్రూట్లో పోతున్నారనే అభిప్రాయం కలుగుతోంది. 2024 ఎన్నికల్లో వైసీపీ ఘోర పరాజయంపాలైంది. ఇంతకంటే వైసీపీ రాజకీయంగా నష్టపోయేది వుండదు. ఇదే సందర్భంలో కూటమి రాజకీయంగా గరిష్టంగా లాభపడింది.

ఇందుకు కారణాలు ఏవైనా కావచ్చు. ఇక ఏదైనా వుంటే, వైసీపీకి ఆదరణ పెరగడం, కూటమికి తగ్గడం అనేవి ప్రకృతి నైజం. ఈ వాస్తవాన్ని చంద్రబాబు విస్మరిస్తున్నట్టున్నారు.అధికారంలో తాముంటూ, ఇంకా వైసీపీని బద్నాం చేయలేదని మంత్రులపై సీఎం చంద్రబాబు రుసరుసలాడడం ఏ మేరకు సబబో ఆయనకే తెలియాలి. అధికారంలో ఉన్న తాము తప్ప, ప్రతిపక్షమే లేకుండా చేయాలని ఆలోచనే సరైంది కాదు. ఎందుకంటే, ఆ ధోరణి ప్రకృతి విరుద్ధం. వైసీపీపై విమర్శలు చేయడానికి మంత్రులకు వచ్చిన సమస్య ఏంటని చంద్రబాబు ప్రశ్నించడం ప్రశంసించాలి.అయితే సమాధానం తెలియనంత అమాయకుడేమీ కాదు చంద్రబాబు. మంత్రులు, కూటమి ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు సంపదపై పడ్డారు. అధికారంలో ఉన్నప్పుడు కాకుండా, మరెప్పుడు సంపాదించుకోవాలనే ప్రశ్న వాళ్ల నుంచి వస్తోంది. దీంతో గుట్టుచప్పుడు కాకుండా తమకు అనుకూలమైన చోట సంపదను వెతుక్కుంటున్నారు. ఒకవేళ ప్రత్యర్థులపై ఘాటుగా విమర్శలు చేస్తే, రానున్న రోజుల్లో రాజకీయ పరిస్థితులు ఏ విధంగా వుంటాయెూ అనే భయం కూటమి ప్రజాప్రతినిధుల్ని వెంటాడుతోంది.ఇప్పుడు తాము విచ్చలవిడిగా కొల్లగొడుతూ, వైసీపీ నాయకుల్ని టార్గెట్ చేస్తే, రేపు అధికార మార్పిడి జరిగితే ఏమవుతుందో అనే భయం వారి నోళ్లను కట్టేస్తోంది. అలాగని వైసీపీపై విమర్శలే చేయడం లేదంటే, అతి ఉత్త అబద్ధం. తాను ఆశించినట్టు మంత్రులు, ఎమ్మెల్యేలు వైసీపీపై విమర్శలు చేయలేదని అంటున్నారు. చంద్రబాబు అంతరంగాన్ని పసిగట్టలేని అమాయకులెవరూ లేరు.వైఎస్ జగన్తో పాటు వైసీపీ నేతలపై దారుణ విమర్శలు చేస్తే, భవిష్యత్లో తాము వద్దనుకున్నా, ఆ పార్టీలోకి వెళ్లనివ్వని పరిస్థితి కల్పించాలనేది చంద్రబాబు ఎత్తుగడ. చంద్రబాబు ఉద్దేశాన్ని గుర్తించిన టీడీపీ నేతల్లో ఎక్కువ మంది%ొ% ముందు చూపుతో సీఎం కోరుకున్నట్టుగా నోరు పారేసుకోడానికి సిద్ధపడడం లేదు. ఇదే చంద్రబాబుకు అసలు మింగుడుపడడం లేదు. తాము ఛీ కొట్టినా, గత్యంతరం లేక టీడీపీలోనే వుండాలని చంద్రబాబు ఆశ. అయితే తామెందుకు వ్యక్తిగత వైరం పెట్టుకోవాలని మంత్రులు, ముఖ్యంగా టీడీపీ ప్రజాప్రతినిధుల ఆలోచనగా వుంది. ఈ పరిణామాలన్నీ చంద్రబాబును ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి.ఏడాది క్రితం దక్కిన ఘన విజయం కంటే, నాలుగేళ్లలో రానున్న ఎన్నికల్లో ఏమవుతుందో అనే బెంగ ఆయనకు మనశ్శాంతిని కరువు చేస్తోంది. మరీ ముఖ్యంగా జగన్ మళ్లీ అధికారంలోకి వస్తాడేమో? అదే జరిగితేఆ ఊహే చంద్రబాబును తీవ్రంగా భయపెడుతోంది. ఆ భయంలో చంద్రబాబు ఏవేవో మాట్లాడుతున్నారు. మంత్రులు, ఎమ్మెల్యేలపై చిందులు తొక్కుతున్నారు. రేపటిపై భరోసా లేకపోతే, కలిగే దుష్పరిణామాలకు ఈ లక్షణాలే నిదర్శనం.

# ఇంధన నిషేధంలో కార్పొరేట్ కుట్ర!

న్యూఢిల్లీ,ప్రపంచంలోనే అత్యంత కాలుష్యభరితమైన రాజధానిగా అపఖ్యాతి మూటగట్టుకుంటున్న ఢిల్లీ నగరంలో ప్రజలకు స్వచ్ఛమైన గాలి, తాగునీరు అందించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రయత్నించవలసింది పోయి కార్పొరేట్ కుట్రలకు తలవంచి ప్రజలపై మరిన్ని భారాలు మోపేందుకు వెనుకాడటంలేదని ఇటీవల పాతవాహనాలకు పెట్రోల్, డీజిల్ ఇవ్వకుండా నిషేధం విధించడం ద్వారా ఢిల్లీలోని బిజెపి ప్రభుత్వం నిరూపించింది. గత జులై 1 నుంచి 10 సంవత్సరాల కంటే పాత డీజిల్ వాహనాలకు, 15 సంవత్సరాల కంటే పాతవైన పెట్రోల్ వాహనాలకు ఇంధనం నింపకుండా నిషేధం అమలు జరిపారు. అయితే ఈ నిషేధంపై ఢిల్లీ ప్రజలనుండి తీవ్రమైన వ్యతిరేకత, ఆగ్రవేశాలు వ్యక్తం కావడంతో మూడు రోజులకే ఢిల్లీ ప్రభుత్వం వెనకడుగు వేసింది.నిషేధాన్ని తాత్కాలికంగా ఉపసంహరించుకుంది. ఈ నిషేధాన్ని అమలు చేయడం ద్వారా ఆటో మొబైల్ రంగంలో అమ్మకాలు పెరుగుతాయని, ప్రభుత్వానికి కూడా పన్నుల రూపంలో భారీగా ఆదాయం చేకూరుతుందని అంచనా వేశారు. అంటే ప్రధానంగా కార్ల కంపెనీలకు ప్రయోజనం చేకూర్చే లక్ష్యంతోనే ఈ నిషేధాన్ని అమలు చేసే ప్రయత్నం చేసినట్లువెల్లడవుతుంది. ఈ నిషేధం కారణంగా అత్యధిక ప్రయోజనం భారతదేశంలోని అతిపెద్ద కార్ల తయారీదారులలో ఒకటైన టాటా గ్రూప్ మాత్రమే పొందగలదు. ఢిల్లీలో కార్లపై ఈ నిషేధం ప్రధానంగా టాటా గ్రూప్ నిధులు సమకూర్చే ఓ స్వచ్ఛంద సంస్థ సిఫార్సుల ఆధారంగా జరగడం గమనిస్తే ఇదంతా ఓ పెద్ద కార్పొరేట్ మోసంగా స్పష్టం అవుతుంది. టాటా గ్రూప్లకు చెందిన ట్రస్ట్ల నుండి ప్రధానంగా విరాళాలు పొందుతున్న ఓ పర్యావరణ సంస్థ 2020లో విడుదల చేసిన నివేదిక సిఫార్సులను బట్టి ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెబుతున్నారు.వాస్తవానికి గతంలో షీలా దీక్షిత్ ప్రభుత్వం సమయం నుండే ఇటువంటి ప్రతిపాదనలు వస్తున్నాయి. అయితే అప్పటి నుండి ఏ ప్రభుత్వం కూడా వీటి అమలు పట్ల ఆసక్తి చూపలేదు. కానీ, ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలలో టాటా గ్రూప్ నుండి భారీగా విరాళాలు పొందడంతో అధికారంలోకి రాగానే ఢిల్లీ ప్రభుత్వం దీని అమలు పట్ల ఆసక్తి చూపినట్లు విమర్శలు చెలరేగుతున్నాయి. మీడియాను ప్రభావితం చేయడంలో ఇతర కార్పొరేట్ కంపెనీలకు భిన్నమైన ప్రజాసంబంధాల వ్యవస్థ టాటా గ్రూప్కు ఉండడంతో ఈ నిషేధం వెనుక ప్రభుత్వాన్ని ప్రభావితం చేసిన ఇటువంటి అంశాలపై మీడియాలో చెప్పుకోదగిన చర్చలు జరగలేదు. 'ఈ నిర్ణయం లక్షలాది కుటుంబాల దైనందిన జీవితాలను, జీవనోపాధిని ప్రతికూలంగా ప్రభావితం చేస్తోంది. మా ప్రభుత్వం వాయు కాలుష్యాన్ని నియంత్రించడానికి పూర్తిగా కట్టుబడి ఉంది.పరిశుభ్రమైన, స్థిరమైన రవాణాకోసం దీర్ఘకాలిక పరిష్కారాలపై పనిచేస్తోంది' అని ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖ గుప్తా తమ తప్పిదం నిర్ణయాన్ని అంగీకరిస్తూ పేర్కొనడం గమనార్హం. నిషేధం విధించే ముందు పర్యవసానాలను పట్టించుకోని ప్రభుత్వం ఇప్పుడు 2018 నాటి సుప్రీం కోర్టు తీర్పును ప్రస్తావిస్తున్నది. 2018లో సుప్రీం కోర్టు తీర్పు ఢిల్లీలో 10 సంవత్సరాల కంటే పాత డీజిల్ వాహనాలను, 15 సంవత్సరాల కంటే పాత పెట్రోల్ వాహనాలను నిషేధించింది. అదే విధంగా, 2014లో జాతీయ హరిత ట్రిబ్యునల్ ఉత్తర్వు కూడా 15 సంవత్సరాల కంటే పాత వాహనాలను బహిరంగ ప్రదేశాల్లో పార్కింగ్ చేయడాన్ని నిషేధిస్తున్నది. అయితే, ఆ విధంగా మూకుమ్మడిగా ఇంధన నిషేధం సాధ్యం కాదని, సాంకేతిక సవాళ్ల కారణంగా దానిని అమలు చేయలేమని ఇప్పుడు ఢిల్లీ పర్యావరణ శాఖమంత్రి మంజిందర్ సింగ్ సిర్సా స్పష్టం చేస్తున్నారు.వాయు కాలుష్యం పర్యావరణంపై తీవ్ర దుష్ప్రభావం చూపడం, వాయు కాలుష్యంతో వాహనాల నుండి వచ్చే కాలుష్యమే ప్రధాన కారణం అవడం నిజమే అయినప్పటికీ ప్రపంచం ఎక్కడ కూడా వాహనాల వయస్సునుబట్టి వాటి కాలుష్య స్థాయిని నిర్ధారించే వరవడి లేదు. ఢిల్లీ ప్రభుత్వం విచిత్రంగా దీనిని కనుగొంది. ఢిల్లీలో, 62 లక్షల 'ఎండ్-ఆఫ్-లైఫ్' వాహనాలను లక్ష్యంగా చేసుకొని ఈ నిషేధాన్ని తెరపైకి తీసుకొచ్చారు. దానితో నేరాలను నిరోధించలేని పోలీసులను పనికి, ఆసుపత్రులకు లేదా పాఠశాలలకు వెళ్లే వ్యక్తుల నుండి దాదాపు 200 వాహనాలను వెంబడించి స్వాధీనం చేసుకోవడానికి మోహరించారు.కేవలం ఢిల్లీలోకి ప్రవేశించడం లేదా పెట్రోల్ పంపుల వద్ద ఆగడం అనే 'నేరం' కోసం వాహనదారులను శిక్షించే ప్రయత్నం చేశారు. వారి వాహనాలను బలవంతంగా లాక్కొని పౌరులను వేధించడంతో వినూత్నమైన వేధింపులకు దిగడం ద్వారా ఢిల్లీ ప్రభుత్వం తీవ్రమైన అపఖ్యాతిని మూటగట్టుకుంది.ఈ వాహన




యజమానులలో చాలామంది కేవలం ఏడు సంవత్సరాల ఈఎంఐలను చెల్లించడం పూర్తి చేశారు. ఇప్పుడు, వారు కష్టపడి సంపాదించిన వాహనాలను 'తుక్కు వాహనాలు'గా పరిగణించడంతో దిక్కుతోచక వారంతా దిగాలుపడ్డారు. ఢిల్లీలో వాయు కాలుష్యం చాలా ఎక్కువగా ఉండడంతో గాలి నాణ్యతను పెంచేందుకు ఈ చర్యలు తీసుకుంటున్నట్లు ఢిల్లీ రాష్ట్ర ప్రభుత్వం వాదించింది. అంటే, ప్రభుత్వ ఆధ్వర్యంలోని కాలుష్య నియంత్రణ (పియుసి) జారీచేసే సర్టిఫికెట్లను ప్రభుత్వమే విశ్వసింపలేని పరిస్థితి నెలకొంది. అభివృద్ధి చెందిన దేశాలు తమ పాత వాహనాలను ఒక పద్ధతి ప్రకార రోడ్ల మీదకు రాకుండా నివారిస్తాయి. వాహనాలను ఉద్గార ప్రమాణాలు, రహదారి యోగ్యత తనిఖీలు చేస్తాయి. అధిక కాలుష్యం కలిగించే వాహనాలను దశలవారీగా తొలగిస్తాయి.అంతేకానీ వాహనాల వయస్సును ప్రామాణికంగా తీసుకోవు.ముఖ్యంగా అమెరికాలో వాహనం వయస్సును ప్రామాణికంగా తీసుకోరు. కాలిఫోర్నియాలో స్మోగ్ చెక్ చేసి, వాహనాలు రోడ్డు మీద తిరగాలా? వద్దా? అనేది నిర్ణయిస్తారు. లండన్, పారిస్, బెర్లిన్ లలో సైతం తక్కువ ఉద్గార మండలం (ఎల్ఈజెడ్), అతి తక్కువ ఉద్గార మండలం (యుఎల్ఇజి) ఆధారంగా పాత వాహనాలను నిషేధించడం లేదా భారీ రుసుములు వసూలు చేయడం గానీ చేస్తారు. జర్మనీలో 3 సంవత్సరాల కంటే ఎక్కువ వయస్సున్న అన్ని కార్లకు ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి అత్యంత కఠినమైన రహదారి యోగ్యత, ఉద్గార పరీక్షలను చేస్తారు. అందులో పాస్ అయితేనే వాటిని రోడ్డు మీదకు అనుమతిస్తారు. ఢిల్లీలో 10 నుండి 15 సంవత్సరాల పాత వాహనాలకు ఇంధనం ఇవ్వొద్దని ప్రభుత్వం ఆదేశించడం దేశ రాజధానిలోని సామాన్య ప్రజలను దోచుకోవడానికి జరిగిన ఓ పెద్ద కుట్రగా మాజీ మంత్రి, ఆప్ నేత మనీష్ సిసోడియా ఆరోపించారు. 18 లక్షల కార్లు, 41 లక్షల బైక్లు ఢిల్లీలో ఉన్నాయని చెబుతూ మొత్తం 61 లక్షల కుటుంబాలు బిజెపి నిర్ణయం కారణంగా నష్టపోతాయని ఆందోళన వ్యక్తం చేశారు.ఈ విధానం వల్ల పేదలకు నష్టం చేకూరుతుందని సర్వత్రా ఆందోళన వ్యక్తం అవుతుంది. వాహనాలను ఆధునీకరించాలని భావిస్తే, ఐరోపా, అమెరికా తరహా పద్ధతులను అవలంబించాలని, కఠినమైన, పారదర్శకమైన ఉద్గార పరీక్ష వ్యవస్థలను ఏర్పాటు చేయాలని సూచిస్తున్నారు. గ్రీన్ జోన్లలో దశలవారీగా పాతవాహనాలను తొలగించాలని భావిస్తున్నారు. ఢిల్లీలో అమల్లోకి తేనున్న ఈ పద్ధతిని త్వరలోనే ఇతర రాష్ట్రాలు కూడా అనుసరించే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తూ అయితే అది శాస్త్రీయంగా జరగాల్సి ఉంటుందని స్పష్టం చేస్తున్నారు.ఈ నిర్ణయంపై పెద్ద ఎత్తున విమర్శలు వస్తుండటంతో నిషేధం అమలును నిలిపివేయక ఢిల్లీ ప్రభుత్వానికి తప్పలేదు. పలు సాంకేతిక సమస్యల వల్ల పాత వాహనాలకు ఇంధన నిషేధం కష్టసాధ్యమని గ్రహించినట్లు ఢిల్లీ పర్యావరణ శాఖ మంత్రి మంజిందర్ సింగ్ సిర్సా చెప్పడం గమనార్హం.అంటే, సాంకేతికమైన వాస్తవాలను పరిగణలోకి తీసుకోకుండా, కేవలం కార్ల కంపెనీలకు ప్రయోజనం కల్పించడం కోసం, వారినుండి వస్తున్న ఒత్తిడుల మేరకు హడావుడిగా ప్రభుత్వం ఈ నిషేధాన్ని అమలు చేసే ప్రయత్నం చేసినట్లు స్పష్టం అవుతుంది. తమ వాహనాలను ఎంతో ప్రేమతో చూసుకునే వ్యక్తులకు కష్టం కలిగించే బదులు, సరిగా నిర్వహించని వాహనాలను స్వాధీనం చేసుకునే ఓ వ్యవస్థను ఏర్పాటు చేయనున్నట్లు తెలపడం ద్వారా ఏదో విధంగా ఈ నిషేధాన్ని అమలు చేసే మార్గాల గురించి అన్వేషిస్తున్నట్లు సంకేతం ఇచ్చారు. పెట్రోల్ బంకుల వద్ద ఏర్పాటు చేసిన ఎఎన్పిఆర్ కెమెరాలు సరిగ్గా పనిచేయడం లేదని, కొత్త హై సెక్యూరిటీ ప్లేట్లను గుర్తించలేకపోతున్నాయని, వాహన వయసు ప్రకారం స్క్రాప్ చేయలేమని వెల్లడైందని మంత్రి ఈ సందర్భంగా నిషేధం అమలులో ప్రభుత్వ

## వ్యవసాయంపై కృత్రిమ మేధ ప్రభావం

న్యూఢిల్లీ, ప్రపంచవ్యాప్తంగా నేడు ప్రతి రంగాన్నీ కృత్రిమ మేధ ప్రభావితం చేస్తోంది. వ్యవసాయ రంగంలోనూ ఈ సాంకేతికత కీలక పాత్ర పోషిస్తోంది. రాబోయే రోజుల్లో సాగు స్వరూపాన్ని ఏఐ పూర్తిగా మార్చివేసేలా ఆవిష్కరణలు జరుగుతున్నాయి. అనేక దేశాలు యాంత్రీకరణను దాటుకుని స్మార్ట్ వ్యవసాయం వైపు పరుగులు తీస్తున్నాయి. ఇండియాలోనూ అటు వైపు అడుగులు పడుతున్నాయి. కృత్రిమ మేధ, డేటా ఆధారిత పరిష్కారాలు సాగులో కొత్త శకానికి నాంది పలుకుతున్నాయి. 1960ల్లో వచ్చిన హరిత విప్లవంతో దేశీయంగా ఆహారోత్పత్తి గణనీయంగా పెరిగింది. అదే సమయంలో నీటికొరత, విచ్చలవిడిగా రసాయన ఎరువులు, పురుగుమందుల వాడకం వంటి సవాళ్లను సాగురంగం ఎదుర్కొం టోంది. వీటికితోడు పంటలపై వాతావరణ మార్పుల ప్రభావం తీవ్రంగా ఉంటోంది. ఈ సమస్యలను పరిష్కరించడానికి, భవిష్యత్ తరాలకు ఆహారభద్రతను అందించడానికి కృత్రిమ మేధ, బిగ్డేటా అనలిటిక్స్ వంటి అత్యాధునిక సాంకేతికతలు ఉపయోగపడతాయి.వ్యవసాయంలో స్థిరత్వం సాధించటానికి ఏఐ ముఖ్య సహాయకారిగా మారుతోంది. డ్రోన్లు, సెన్సర్లు తదితరాల ద్వారా రైతులు నేల ఆరోగ్యం, వాతావరణ పరిస్థితులు, పంట పెరుగుదల, తెగుళ్ల గురించి తెలుసుకోవచ్చు. ఈ సాంకేతికతలు వనరులను సమర్థంగా వినియోగించుకోవడానికి, నీటిపారుదల, పంటల రక్షణకు సంబంధించిన నిర్ణయాలు తీసుకోవడానికి తోడ్పడతాయి. ఏఐ ఆధారిత ముందస్తు విశ్లేషణల సాయంతో మార్కెట్ పోకడలను తెలుసుకొని, నష్టాలను తగ్గించుకోవచ్చు. నేల స్వభావం, పంట రకాలు, పర్యావరణ పరిస్థితులకు అనుగుణంగా సాగు పద్ధతులను ఏఐ సాంకేతికత సూచిస్తుంది. వాటిద్వారా పర్యావరణ మార్పుల ప్రభావాన్ని తగ్గించడంతోపాటు- పంటల ఉత్పాదకతను పెంచుకోవచ్చు. ఏఐ ఆధారిత చాట్బాట్లు, మొబైల్ యాప్లతో ఉత్తమ వ్యవసాయ విధానాలను అన్నదాతలకు తెలియజెప్పవచ్చు. సహజవనరుల నిర్వహణ, పర్యావరణ పరిరక్షణలో ఏఐ, డేటా అనలిటిక్స్ కీలకపాత్ర పోషిస్తాయి. ఉపగ్రహ చిత్రాలు, భౌగోళిక సమాచారాన్ని విశ్లేషించడం ద్వారా అటవీ నిర్మూలన, నేల క్షీణత, నీటి కాలుష్యాన్ని పర్యవేక్షించ వచ్చు. పర్యావరణ వ్యవస్థలను, జీవవైవిధ్యాన్ని సంరక్షించడానికి ఇవి తోడ్పడతాయి.ప్రపంచ జనాభా 2050 నాటికి వెయ్యి కోట్లకు చేరుతుందని అంచనా. పెరిగే జనాభాకు అనుగుణంగా పంట దిగుబడులను సాధించాలి. ఆహార కొరతను అధిగమించడానికి ఉత్పాదకతను పెంచడమే పరిష్కారం. ఈ విషయంలో ప్రపంచంలోని చాలా దేశాలు అనేక సవాళ్లు ఎదుర్కొంటు-న్నాయి. వాతావరణ మార్పులు, పెరుగుతున్న కాలుష్యం వల్ల విత్తనాలు విత్తడానికి సరైన సమయాన్ని నిర్ణయించడం రైతులకు సవాలుగా మారింది. కృత్రిమ మేధ సహాయంతో కర్షకులు వాతావరణ పరిస్థితులను విశ్లేషించవచ్చు.?మన దేశంలో వ్యవసాయంలో ఏఐ, డేటా ఆధారిత అనువర్తనాలను విస్తృతంగా ఉపయోగించడానికి ప్రభుత్వ ఏజెన్సీలు, పరిశోధనా సంస్థలు, వ్యవసాయ సంఘాల సమష్టి కృషి అవసరం. ఇండియాలో ఎక్కువమంది చిన్న, సన్నకారు రైతులే. తమకున్న చిన్న కమతాల్లో ఆధునిక పరికరాలను వినియోగించడం వారికి సమస్యగా మారింది. భవిష్యత్తులో సాగు మొత్తం ఏఐ కేంద్రంగానే జరిగే అవకాశం ఉంది. దానికి అనుగుణంగా వ్యవస్థలను సమాయత్తం చేయడం ప్రభుత్వాల కర్తవ్యం.ఇంకా 50 శాతం పైగా ప్రజలు వ్యవసాయంపైనే ఆధారపడి జీవిస్తున్నారు. అందువల్ల ఈ రంగంలో ఎంతగా ప్రోత్సాహం దక్కితే అంతగా పురోగతి లభిస్తుంది. దేశ ఆర్థిక వ్యవస్థకు ఊతంగా ఉంటుంది.

## నటులు శ్రీకాంత్,కృష్ణలకు బెయిల్

చెన్నై, డ్రగ్స్ కేసులో నటులు శ్రీకాంత్, కృష్ణకు మద్రాస్ హైకోర్ట్ షరతులతో కూడిన బెయిల్ ఇచ్చింది. చిత్ర పరిశ్రమలో కలకలం రేపిన డ్రగ్స్ కేసులో నటులు శ్రీకాంత్, కృష్ణకు మద్రాస్ హైకోర్ట్ షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. డ్రగ్స్ సేవించిన ఆరోపణలతో గత జూన్లో శ్రీకాంత్, కృష్ణను పోలీసులు అరెస్ట్ చేశారు. వీరిద్దరి వ్యక్తిగత బెయిల్ పిటిషన్లపై బుధవారం మద్రాస్ హైకోర్టులో విచారణ జరిగింది. మరోవైపు, ఈ కేసుకు సంబంధించిన దర్యాప్తు కొనసాగుతోంది. జూన్ 23వ తేదీన శ్రీకాంత్ను చెన్నై నగరంలోని డ్రగ్ నెట్వర్క్ లో పాలుపంచుకున్నారనే ఆరోపణలతో నంగనల్లూరు పోలీసులు అరెస్ట్ చేశారు. వారం రోజుల తర్వాత కృష్ణ, ఆయన సహచరుడిని కూడా అదే కేసులో బ్యాంక్ లావాదేవీలు, సాక్షుల వాంగ్మూలాల ఆధారంగా పోలీసులు అరెస్ట్ చేశారు. మద్రాసు హై కోర్టు బెయిల్ మంజూరు చేయడంతో నటు-లు శ్రీకాంత్, కృష్ణ విడదల అయ్యారు.

## పంచాయితీకి తెరపడినట్లేనా?

హైదరాబాద్,ఓరుగల్లు కాంగ్రెస్ పంచాయితీ మొన్నటి వరకు హాట్ టాపిక్గా కొనసాగింది. రాష్ట్ర వ్యవహాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, క్రమశిక్షణ కమిటీ ఛైర్మన్ మల్లురవి దగ్గరకు వ్యవహారం వెళ్లింది. అయినా రెండు వర్గాలు తగ్గకపోవడంతో ఫైనల్గా మ్యాటర్ సీఎం రేవంత్ రెడ్డి దగ్గరికి చేరడంతో ఇటు కొండాతో అటు ఎమ్మెల్యేలతో మాట్లాడి సెట్ చేశారని టాక్. కొండా దంపతులు..ఓరుగల్లు కాంగ్రెస్ ఎమ్మెల్యేలతో ముఖ్యమంత్రి వేర్వేరుగా మాట్లాడాంట. దీంతో సవాళ్లు,ప్రతి సవాళ్లు చేసుకున్న నేతలు ఇప్పుడు తమ పార్టీ ఇంటర్నల్ మ్యాటర్ అంటున్నారు.ఒకానొక దశలో కడియం, రేవూరి, నాయిని రాజేందర్రెడ్డి లాంటి ఎమ్మెల్యేలు తాము కావాలో..కొండా ఫ్యామిలీ కావాలో తేల్చుకోవాలంటూ ఇంచార్జ్కు అల్టిమేటం జారీ చేశారు. క్రమశిక్షణ కమిటీ ముందు కూడా తమ వాదన బలంగా వినిపించారు. కానీ సీఎం రేవంత్ ఎంట్రీతో అంతా చల్లబడ్డారట. ఒకవైపు ఎమ్మెల్యేలతో.. మరోవైపు మంత్రి కొండా సురేఖ, కొండా మురళితో సీఎం స్వయంగా మాట్లాడారు. కొండా మురళితో దాదాపు గంటకు పైగా సీఎం సమావేశమై సమస్యకు ఫుల్స్టాప్ పెట్టాల్సిందిగా కోరారట. పంచాయితీ ఇలాగే కొనసాగితే.. త్వరలో రాబోయే లోకల్ బాడీ ఎన్నికలపై ఎఫెక్ట్ పడే ప్రమాదం ఉందని.. రెండు వర్గాలకు నచ్చజెప్పారట. కొండా మురళి కూడా సీఎం స్వయంగా పిలిపించుకొని మాట్లాడటంతో..తమ ప్రయత్నమంతా పార్టీ కోసమే..అలాంటప్పుడు పార్టీకి డ్యామేజ్ చేస్తామా అంటూ సైలెంట్గా ఉండేందుకే ఓకే చెప్పారట. ఎమ్మెల్యేలు కూడా కూల్ అయిపోయారు. కొండా మురళికి భయపడుతున్నామా బొంగేం కాదంటూ మాట్లాడిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్రెడ్డి..ఇప్పుడు తమ పార్టీ ఇంటర్నల్ వ్యవహారం మేం, మేం చూసుకుంటామంటూ కూల్ డౌన్ అయ్యారట. ఈ ఓవరాల్ ఎపిసోడ్లో కొండా ఫ్యామిలీ పైచేయి సాధించిందనేది గాంధీభవన్ టాక్. వరంగల్ పాలిటిక్స్లో ఎమ్మెల్యేలుగా మేం కావాలో లేక కొండా ఫ్యామిలీనో తేల్చుకోవాలని ఎమ్మెల్యేలు పార్టీకి అల్టిమేటం జారీ చేసిన తర్వాత కొండా ఫ్యామిలీపై ఎలాంటి చర్యలు ఉంటాయోనన్న ఊహాగానాలు వినిపించాయి. ఇలా ఈ వ్యవహారం కూల్ కావడంతో మరోసారి ఓరుగల్లు కాంగ్రెస్లో కొండా పైచేయి సాధించారనే టాక్ నడుస్తోంది.

పలువురు ఎమ్మెల్యేల గెలుపులో కొండా మురళి పాత్ర..

తమ కుటుంబం మీద వ్యతిరేక గ్రూపు చేస్తున్న ఆరోపణలు, విమర్శలను రేవంత్ దగ్గర ప్రస్తావించారు కొండా సురేఖ. అయితే కొండా ఫ్యామిలీకి వ్యతిరేకంగా ఎవరూ మాట్లాడొద్దని జిల్లాలోని ఎమ్మెల్యేలకు చెప్పాలని పీసీసీ చీఫ్ను ఆదేశించారట సీఎం రేవంత్. కొండా ఫ్యామిలీ అండ పార్టీకి వరంగల్ జిల్లాలో చాలా అవసరం అని అన్నారట.

# వైసీపీ కార్యకర్తలూ అర్థమవుతోందా !?



విజయవాడ:విజయవాడలో లెనిన్ సెంటర్ పేరు మార్చాలని ఏపీ బీజేపీ కొత్త అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ చేసిన ప్రకటనను చూసి సాధారణ ప్రజలు ఇక వీరు ఎప్పటికీ మారరన్న కామెంట్లు వినిపిస్తున్నారు. యువనాయకుడు అయిన మాధవ్ .. కాస్త ప్రజా కోణంలో రాజకీయాలు చేస్తారని అనుకున్నారు. బీజేపీ మార్క్ హిందూయిజం వాదనను బలంగా వినిపిస్తే అది వారి పార్టీ విధానమను కుంటారు. కానీ ఇలా ప్రజల్లో పాతుకుపోయిన పేర్లను మార్చేయాలంటూ.. అడ్డగోలు డిమాండ్లు వినిపిస్తున్నారు.విజయవాడలో లెనిన్ సెంటర్ లో లెనిన్ విగ్రహం పెట్టి 40 ఏళ్లకుపైగా అవుతోంది. ప్రత్యేకంగా ఆ సెంటర్ కు ఎవరూ లెనిన్ సెంటర్ అని పేరు పెట్టలేదు. అక్కడ లెనిన్ విగ్రహం ఉంది కాబట్టి ప్రజలు అలా పిలవడం ప్రారంభించారు. ఆ లెనిన్ ఎవరు అనే దానిపై ఇప్పటి తరానికి పెద్దగా తెలియదు. ఇంటలెక్చువల్స్ , కమ్యూనిజంపై ఆసక్తి ఉండి.. ప్రత్యేకంగా తెలుసుకున్న వారికే తెలుస్తుంది. ఇప్పుడు ఆ పేరును వివాదం చేయాల్సిన అవసరమే లేదు. దాని వల్ల కమ్యూనిస్టులు మరింతగా బీజేపీపై విమర్శలు చేసి ప్రచారంలోకి రావడానికి ..లెనిన్ గురించి ఇప్పటి వాళ్లకు తెలియచేసే ప్రయత్నం చేసుకుంటారు. నిర్వీర్యమైపోతున్న కమ్యూనిస్టులకు మేలు చేసినట్లుగా ఈ వివాదం సృష్టించినట్లు అవుతుంది.బీజేపీ నేతలు గుంటూరులో జిన్నాటవర్ సెంటర్ మీద కూడా ఇలాగే మాట్లాడారు. అసలు జిన్నాటవర్ పాకిస్తాన్ జాతిపిత పేరు మీద పెట్టటారని ఎవరికీ తెలియదు. ఎవరూ అనుకోరు కూడా. కానీ గుంటూరులో ఉండే వారికి ఆ సెంటర్ తో ప్రత్యేక అనుబంధం ఉంటుంది. ఆ ఏరియాపై వివాదం చేస్తే ప్రజలందరికీ కోపం వస్తుంది. లెనిన్ సెంటర్ విషయంలోనూ అంతే. ప్రజల ఎమోషన్స్ లో ఆ ప్రాంతాలు భాగంగా ఉంటాయి. వాటి జోలికి వెళ్లడం వల్ల.. ఎలాంటి ఉపయోగం ఉండదు. ఆ పేర్లకు మతాలు, భావజాలాలు అంటగట్టి మార్చాలని డిమాండ్ చేస్తే ప్రజల మద్దతు రావడం సాధ్యం కాదు పైగా నెగెటివిటీ వస్తుంది. లెనిన్ సెంటర్ పేరు మార్చాలని మాధవ్ అన్న తర్వాత.. ఎక్కువగా వినిపించిన డిమాండ్ ముందు అహ్మదాబాద్ పేరు మార్చాలని. ఎందుకు మార్చడం లేదు ?

# బనకచర్ల ఏపీ కాళేశ్వరమా ?

అమరావతి,ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టాలని అనుకుంటున్న బనకచర్ల ప్రాజెక్టుపై ఇప్పుడు రెండు రాష్ట్రాల్లోనూ విస్తృత చర్చ జరుగుతోంది. సీఎం చంద్రబాబు ఈ ప్రాజెక్టును గేమ్ చేంజర్ గా అభివర్ణిస్తున్నారు. గోదావరి నీటిని రాయలసీమకు తరలించడానికి ఇది ఎంతో ఉపయోగపడుతుందని చెబుతున్నారు. అయితే గోదావరి నీరు దోపిడీ చేస్తున్నారని తెలంగాణలో రాజకీయం ప్రారంభమయింది. అనూహ్యంగా ఏపీలోనూ ఈ బనకచర్లకు అంతగా మద్దతు లభించడం లేదు. కొంత మంది నిపుణులు ఇది ఏపీకి, రాయలసీమకు ఏ మాత్రం ఉపయోగపడదని కాళేశ్వరంలాగా భారంగా మారుతుందని విశ్లేషించడం ప్రారంభించారు.

బనకచర్లకు వ్యతిరేకంగా ఏబీవీ గళం

రిటైర్డ్ ఐపీఎస్ అధికారి ఏబీవీ వెంకటేశ్వరరావు ఓ ఫోరం పెట్టుకుని మొదట బనకచర్లకు వ్యతిరేకంగా మాట్లాడటం ప్రారంభించారు. ఆ ప్రాజెక్టు వల్ల ఆర్థిక భారం తప్ప రాయలసీమకు కూడా ఉపయోగం ఉండదని ఇంటలెక్చువల్స్‌తో మీటింగ్ పెట్టి విశ్లేషించారు. అదే సమయంలో బనకచర్లను నిర్మించడం వల్ల కృష్ణానదిలో నీటి వాటాను కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. నీటిని ఎత్తిపోయడం వల్ల వచ్చే ఆదాయానికి.. పెట్టే ఖర్చుకు పొంతన ఉండదని వాదించారు. మెల్లగా ఆయన వాదనకు ఏపీలో మద్దతు పెరుగుతోంది. ఏపీకి మరో కాళేశ్వరంలా మారే ప్రమాదం ఉందని హెచ్చరికలు ప్రారంభమయ్యాయి.

తెలంగాణకు గుదిబండగా కాళేశ్వరమన్న భావన

చాలా బనకచర్ల ప్రాజెక్టును ఏపీ కాళేశ్వరంగా విశ్లేషిస్తున్నారు. ఇది పూర్తిగా నెగెటివ్ కోణంలోనే ఉంటోంది. కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణకు గుదిబండగా మారిందని ఎక్కువ మంది నమ్ముతున్నారు. లక్ష కోట్ల ప్రజాధనం,అప్పులను పెట్టి నిర్మించిన ఆ ప్రాజెక్టు వల్ల ఉపయోగమే లేదన్న అభిప్రాయం ఎక్కువ మందిలో ఉంది. ఎత్తి పోసిన నీరు వల్ల వేల ఎకరాల్లోనే పంట స్థిరీకరణ జరిగిందని..కానీ పెట్టిన డబ్బులకు .. జరుగుతున్న సంపద సృష్టికి సంబంధమే



లేదంటున్నారు. అసలు కరెంట్ బిల్లులకే వేల కోట్లు చెల్లించాల్సి వస్తుందని.. గుర్తు చేస్తున్నారు. ఇప్పుడు బనకచర్ల కూడా అలాగే అవుతుందని%శా% ఏపీకి గుదిబండగా మారుతుంది కానీ ప్రయోజనం ఉండదని అంటున్నారు.

ఏపీపై భారం లేకుండా బనకచర్ల

అయితే ఏపీ ప్రభుత్వం బనకచర్ల విషయంలో చాలా స్పష్టతతో ఉంది. రాయలసీమకు నీరు సరిపోయేలా అందించగలగాలంటే.. ఇదొక్కటే మార్గం అనుకుంటోంది. కృష్ణాలో నీటి కొరత ఏర్పడుతున్నందున గోదావరిని వినియోగించుకోవడం మార్గమని భావిస్తోంది. అదే సమయంలో బనకచర్ల నిధుల విషయంలో పెద్దగా తంటాలు లేవు. పెన్నా %-% గోదావరి అనుసంధానానికి కేంద్రం నిధులు ఇస్తుంది. జాతీయ నదుల అనుసంధాన కార్యక్రమంలో భాగంగా నిధులొస్తాయి. ప్రభుత్వం రూపాయి కూడా ఖర్చు పెట్టకుండా.. ప్రాజెక్టు చేపట్టే ఆలోచన చేస్తోంది. అందుకే భారం కాబోదని అంటోంది. అయితే ఇలాంటి ప్రాజెక్టులు పట్టాలెక్కడానికి ఎన్నో ఆటంకాలు వస్తాయి. ఎంత మేర సక్సెస్ అవుతారో చూడాల్సి ఉంది.

# హైడ్రా వర్సెస్ ప్రణీత్ గేటెడ్ కమ్యూనిటీ



హైదరాబాద్,హైడ్రాను ఏ ఉద్దేశంతో ఏర్పాటు చేశారో కానీ.. ఆ పనులు మాత్రం చాలా పరిమితంగా చేస్తుందని రియల్ ఎస్టేట్ పంచాయతీలు ఎక్కువగా చేస్తుందన్న విమర్శలు ఎదుర్కొంటోంది. రాజకీయ పార్టీల మాదిరిగా.. హైడ్రాకు ప్రశంసలు అని మీడియాలో ప్రచారం చేయించుకోవడానికి ఆసక్తి చూపిస్తోంది. కానీ కొన్ని కొన్ని చర్యలు మాత్రం వివాదాస్పదం అవుతోంది. తాజాగా ప్రణీత్ ఆంటిల్యా అనే గేటెడ్ కమ్యూనిటీ గోడ కూల్చివేయడం వివాదాస్పదమవుతోంది. బాచుపల్లి రెవెన్యూ విలేజ్ మ్యాప్ ప్రకారం ప్రణీత్ ఆంటీలియా బిల్డర్ అడ్డుగోడ కట్టారంటూ కొందరు స్థానిక రాజకీయ నాయకులు హైడ్రా కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. పోలీసుల సహకారంతో ఇటీవల యాంటిలీయా సరిహద్దు గోడను నేలమట్టం చేయించారు. హెచ్ఎండీఏ నిర్వహించిన వేలం పాటలో.. స్థలం కొనుగోలు చేసి బిల్డర్లు ఆ గేటెడ్ కమ్యూనిటీ నిర్మించారు. పన్నెండేళ్ల నుంచి ఆరు వందల యాభై కుటుంబాలు నివసిస్తున్నాయి. ప్రణవ్ యాంటిలీయా ప్రాజెక్టులో.. ఒకే ఒక్క అరవై ఫీట్ల రోడ్ ఉంది. మిగతా ముప్పయ్ అడుగుల రోడ్లే ఉన్నాయని కమ్యూనిటీ వాసులు చెబుతున్నారు. తమ విల్లా కమ్యూనిటీ చెరువులో లేదు.. బఫర్ జోన్‌లో కూడా లేదు.. ఎవరో వ్యక్తులు తప్పుడు సమాచారాన్ని అందిస్తే.. అది నిజమేనని నమ్మి.. తమ కమ్యూనిటీ సరిహద్దు గోడను కూల్చడమేమిటని స్థానిక ప్రజలు హైడ్రాను ప్రశ్నిస్తున్నారు.దీనిపై హైడ్రా సుదీర్ఘమైన వివరణ సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది. మల్లంపేట ఔటర్ రింగురోడ్డు ఎగ్జిట్ నుంచి బాచుపల్లి క్రాస్ రోడ్స్ మీదుగా ప్రగతినగర్ కు కేవలం 3 కిలోమీటర్లు మాత్రమే ప్రయాణిస్తే సరిపోతోంది. కాని దారి మధ్యలో ప్రణీత్ ఆంటిల్యా వారు నిర్మించిన అడ్డుగోడతో 8 కిలోమీటర్ల దూరం ప్రయాణించాల్సి వస్తోందని మల్లంపేట గ్రామప్రజలతో పాటు.. మరో 10 కాలనీల వాసులో ఆవేదన వ్యక్తం చేస్తున్నారని చెప్పింది. అంతే కాదు అది గేటెడ్ కమ్యూనిటీ కాదని హైడ్రామా చెబుతోంది. హెచ్ ఎం డీఏ అనుమతిచ్చిన లే ఔట్ లో గేటెడ్ కమ్యూనిటీ కాదని ఉందని పక్కన ఉన్న కాలనీవాసులకు దారి చూపాలని ఎంతో స్పష్టంగా పేర్కొందని చెబుతున్నారు. ఆ క్రమంలోనే అక్కడి ప్రహరీలను హైడ్రా ఇటీవల తొలగించిందన్నారు.అయితే అసలు సమస్య పరిష్కారం కోసం నిజాంపేట్ మాస్టర్ ప్లాన్ ప్రకారం.. మల్లంపేట్ ఓఆర్ఆర్ ఎగ్జిట్ 4ఏ నుంచి రెడ్డీ ల్యాబ్స్ మీదుగా ఓల్డ్ ముంబై దర్గా వరకూ వంద అడుగుల రోడ్డును అభివృద్ధి చేస్తే సరిపోతుదంని అక్కడి ప్రజలు చెబుతున్నారు. శాశ్వత పరిష్కారాన్ని వదిలేసి చిన్న చిన్న కాలనీలను టార్గెట్ చేయడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. పన్నెండేళ్లుగా ఉన్న గేటెడ్ కమ్యూనిటీని .. గేటెడ్ కమ్యూనిటీ కాదని చెప్పడం.. బళ్ల బాట ఉందని కొత్తగా వాదన తీసుకు రావడంతో హైడ్రా పై న్యాయపోరాటానికి ప్రణీత్ అంటీలియా వాళ్లు సిద్ధమవుతున్నారు.

# యూనివర్సిటీ భూములను కాపాడుకుందాం..

హనుమకొండ ,జులై 10: అన్యాక్రాంతమవుతున్న కాకతీయ యూనివర్సిటీ భూములను కాపాడుదాం.. భవిష్యత్ తరాలకు అందిద్దామని విద్యార్థి సంఘాల నాయకులు అన్నారు. గతనెల 17న యూనివర్సిటీ పాలకమండలి యూనివర్సిటీ భూముల్లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాలకమండలి ఆమోదం తెలిపిన నిర్ణయాన్ని వెంటనే తీసుకోవాలని కాకతీయ యూనివర్సిటీ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో సంతకాల సేకరణ చేపట్టారు.ఓ కార్యక్రమానికి ముఖ్యఅతి థులుగా హాజరైన భారత్ బచావో రాష్ట్ర నాయకులు, విశ్రాంత అధ్యాపకులు వెంగల్‌రెడ్డి, ఓంబ్రహ్మంలు మాట్లాడుతూ ఇప్పటికే ప్రభుత్వం వివిధ అవసరాల దృష్ట్యా కొంత భూమిని తీసుకున్నదని, కబ్జాకోరలు కొంత భూమిని ఆక్రమించారని ఇప్పుడు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణం కోసం 20 నుంచి 30 ఎకరాల వరకు భూములు తీసుకోవడం వలన యూనివర్సిటీ భవిష్యత్తు అవసరాలకు భూముల కొరత ఏర్పడుతుందన్నారు.యూనివర్సిటీ



భూములను ఇతరత్రా అవసరాలకు వినియోగించకుండా భవిష్యత్తు యూనివర్సిటీ అవసరాల కోసం కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపైన ఉందని యూనివర్సిటీ అధికారులు ఈ విషయమై దృష్టి సారించి అన్యాక్రతమవుతున్న భూముల చుట్టూ ప్రహరీగోడ నిర్మించాలని డిమాండ్ చేశారు.

# “శత్రువులు ఎక్కడో ఉండరు... చెల్లెళ్ళ రూపంలో ఇంట్లోనే ఉంటారు”!

హైదరాబాద్,తెలంగాణ, ఆంధ్రప్రదేశ్.. రాష్ట్రాలుగా విడిపోయినా మిగిలిన ఏ విషయంలోనూ విడిపోలేదనే చెప్పొచ్చు. ఒకప్పుడు మద్రాస్ తో ఆంధ్రులకు ఎలాంటి సంబంధం ఉండేదో అంతకంటే ఎన్నో రెంట్లు ఎక్కువ అనుబంధం ఇరు రాష్ట్రాల మధ్య ఇప్పుడూ కొనసాగుతోంది! దీంతో.. ఇరు రాష్ట్ర రాజకీయాల్లో ఉన్న రెండు కుటుంబాలు, అందులోని ఆడపడుచులకు సంబంధించిన ఆసక్తికర చర్చ హాట్ టాపిక్ గా మారింది.అవును... రాజశేఖర్ కుమార్తె షర్మిల, చంద్రశేఖర్ కుమార్తె కవిత లు ఇప్పుడు రెండు తెలుగు రాష్ట్రాల రాజకీయాల్లో హాట్ టాపిక్ అనే చెప్పాలి! ఉమ్మడి రాష్ట్ర రాజకీయంలో వైఎస్సార్ పాత్ర గురించి ఎంత చెప్పినా తక్కువే అని అంటారు.. తెలంగాణ రాజకీయాలను కేసీఆర్ లేకుండా ఊహించలేమని కొంతమంది చెబుతారు. అలాంటి ఉద్దండులకు వీరు ముద్దుల కుమార్తెలు!ఇదే సమయంలో.. వీరిద్దరూ నోరు మాట్లాడటం మొదలుపెడితే.. తమ తండ్రుల గురించే మాట్లాడతారు. వీరిద్దరికీ వారిద్దరే హీరోలు. వీరి రాజకీయ భవిష్యత్తుకు వారే అన్నీ! వారి వారి తండ్రుల పేర్లే వీరి బలాలూ, బలగాలు! కట్ చేస్తే... ఇద్దరికీ వారి వారి అన్నలే విలన్లు! ఇన్ని సమపోలికలు ఉన్న వీరికి రాజకీయంగా ఓ అతిపెద్ద వ్యత్యాసం ఉంది!అదేమిటంటే... తండ్రి హీరో, అన్న విలన్, ఇద్దరి భర్తల పేర్లు అనీల్! ఈ పోలికల సంగతి పక్కనపెడితే... తెలంగాణ ఉద్యమ సమయంలో కేటీఆర్ పాత్రతో పాటు కవిత పాత్ర అత్యంత కీలకమనే చెప్పాలి. ఇద్దరూ ఎవరి స్థాయిలో వారు పోరాడారు! తెలంగాణ కోసం సాంస్కృతిక కార్యక్రమాలు జరుపుతూ ప్రజలను జాగృతం చేసిన చరిత్ర కవిత కు ఉంది.అయితే.. టీఆరెస్స్ (ప్రస్తుత బీఆరెస్స్) అభివృద్ధిలో కవిత కంటే కేటీఆర్ పాత్ర కాస్త ఎక్కువని చెబుతుంటారు! ప్రధానంగా రెండోసారి అధికారంలోకి రావడంలో! అయితే.. పదవుల విషయంలో కవితకు తండ్రి కేసీఆర్ అయినా, అన్న కేటీఆర్ అయినా ఉన్నంతలో మంచి గౌరవమే ఇచ్చారని చెబుతారు. ఆమె ఎంపీగా పనిచేశారు. టర్వాత ఓటమి పాలైతే ఎమ్మెల్సీ ఇచ్చారు!ఉన్నంతంలో ఆమెకు రాజకీయ పదవులు, అధికారిక ప్రోటోకాళ్లు దూరం కాకుండానే చూసుకున్నారు కేసీఆర్, కేటీఆర్ అని చెబుతారు! ఇక ఢిల్లీ లిక్కర్ స్కాం వ్యవహారం అయితే బీఆరెస్స్ కు, కేసీఆర్, కేటీఆర్ లకు పెద్ద తలనొప్పులే తెచ్చిపెట్టిందని చెబుతారు!కట్ చేస్తే... వైసీపీ విజయంలో, జగన్ జైల్లో ఉన్నప్పుడు తన తల్లితో కలిసి చెల్లెల్లు షర్మిల సుమారు 16నెలలు పార్టీకి చేసిన సేవ గొప్పదనే చెప్పాలి! నాడు ఆమె ఆ స్థాయిలో ధైర్యం చేసి ముందుకు సాగకపోతే.. పార్టీకి పునాదుల సమయంలోనే ఊహించని స్థాయిలో ఇబ్బందులు ఎదురయ్యేవని చెబుతారు! అయితే 2019లో వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆమెకు దక్కింది ఏమిటి?వారి వ్యక్తిగత కుటుంబ అస్తుల సంగతి కాసేపు పక్కనపెడితే.. జగన్ ఆమెకు ఎలాంటి పదవులూ ఇవ్వలేదు! అయితే... పదవులన్నీ ఇంట్లో వాళ్లే తీసుకోకూడదని వైసీపీ వాళ్లు సమర్థించుకున్నా... షర్మిలకు ఎలాంటి పదవి ఇచ్చినా అది ప్రజల నుంచి ఎలాంటి అభ్యంతరానికీ అవకాశం ఇవ్వదు! జగనన్న వదిలిన బాణంపై ఆమెకు ప్రజల్లోనూ, కార్యకర్తల్లోనూ ఐడెంటిటీ ఉ



ంది!దీంతో.. ఆమె తెలంగాణలో పార్టీ పెట్టి, దాన్ని కాంగ్రెస్ లో కలిపేసి, ఇప్పుడు అదే పార్టీకి ఏపీ చీఫ్ గా ఉన్నారు! ఆమె రాజకీయ భవిష్యత్తు ఇక హస్తం గుర్తు తోనే అని ఆమె ఫిక్సైనట్లు కనిపిస్తున్నారు. తన తండ్రి వైఎస్సార్ – కాంగ్రెస్ పార్టీ.. వేరు వేరు కాదనేది ఆమె మాటగా వినిపిస్తుంటుంది! కవిత మాత్రం తమ నాయకుడు కేసీఆరే అని చెబుతున్నారు!ఇలా పైకి ఇద్దరి పరిస్థితి ఒకటే అన్నట్లుగా పైకి కనిపిస్తున్నా.. ఇద్దరి గతం పూర్తి వైవిధ్యం, ప్రస్తుతానికి కనిపిస్తున్న రాజకీయ భవిష్యత్తు విభిన్నం అనే చెబుతుంటారు రాజకీయ విశ్లేషకులు.ఆ సంగతి అలా ఉంటే... ఇక వీరిద్దరి అన్నల విషయానికొస్తే... వారి వారి రాజకీయాలకు చెల్లెల్లు కచ్చితంగా నెగిటివ్ ప్రభావం చూపిస్తున్నారనే చెప్పాలి! ప్రత్యర్థులకు అవకాశాలు ఇస్తున్నారనే అంటారు! 2024 ఎన్నికల్లో వైసీపీ ఘోర ఓటమి పాలవ్వడానికి షర్మిల మాత్రమే కారణం కాకపోవచ్చు కానీ... ఆమె కూడా ఒక కారణం అని చెప్పి తీరాలనేది చాలా మంది అభిప్రాయం!పైగా... ఆమె అధికార కూటమి ప్రభుత్వంపై పోరాటం అని చెబుతున్నాపటికీ... ప్రధానంగా జగన్ పైనే ప్రత్యక్ష, పరోక్ష రాజకీయ, వ్యక్తిగత పోరాటం అనేది సుస్పష్టం! ఈ విషయంలో ఆమె ఇప్పట్లో తగ్గేలా కనిపించడం లేదని అంటారు.. భవిష్యత్తులో జాతీయ రాజకీయాల్లోని సమీకరణలు మారేవరకూ!ఇక కవిత విషయానికొస్తే... వచ్చే ఎన్నికల్లో కేటీఆర్ రాజకీయ భవిష్యత్తుకు ఆమె ఎలాంటి అడ్డు అనేది ఆసక్తికర విషయం! వచ్చే ఎన్నికల్లో బీఆరెస్స్ అధికారంలోకి వస్తే కేసీఆర్ మాత్రమే సీఎం అనేది అటు కేటీఆర్, ఇటు హరీష్ రావు చెబుతున్నారు. కాకపోతే టాప్ 2 కేటీఆర్ అని అంటున్నారు. ఇక్కడే కవిత కు సమస్య అనే విశ్లేషణలు వినిపిస్తుంటాయి!ఈ నేపథ్యంలోనే... జగన్, కేటీఆర్ ఎప్పుడైనా ఫోన్లు మాట్లాడుకున్నా.. వ్యక్తిగతంగా కలిసినప్పుడు మాట్లాడినా.. వారిద్దరూ “అ ఆ” సినిమాలోని ... “శత్రువులు ఎక్కడో ఉ ండరన్నా... చెల్లెళ్ళ రూపంలో ఇంట్లోనే ఉంటారు!” అని చెప్పుకునే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని అంటున్నారు నెటిజన్లు! ఇది (ప్రస్తుతానికి) వారి విషయంలో అయితే నిజమేనా? లేక, డైలాగ్ రివర్సా..??

# ట్రంప్ టారిఫ్‌లకి భయపడం.. అమెరికాపై భారీ సుంకాలు విధిస్తాం



బ్రెజిల్ : బ్రెజిల్ మాజీ అధ్యక్షుడు జైర్ బోల్సోనారో పట్ల ఆ దేశం అవమానిస్తున్న తీరుకు అక్కడి ఎగుమతులపై 50 శాతం సుంకాన్ని విధిస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు.ఇక, ట్రంప్ ప్రకటన తర్వాత కొద్దిసేపటికే బ్రెజిల్ అధ్యక్షుడు లూయిజ్ ఇన్సియో లులా డా సిల్వా ఎక్స్ (ట్విట్టర్) వేదికగా ఓ పోస్ట్ చేశారు. అందులో సుంకాలను ఏకపక్షంగా పెంచే ఏ చర్యకైనా బ్రెజిల్ ఆర్థిక చట్టం ప్రకారం ప్రతిస్పందించబడుతుంది అని అధ్యక్ష కార్యాలయం ఒక ప్రకటనలో వెల్లడించింది. త్వరలో యూఎస్ వస్తువులపై బ్రెజిలియన్ సుంకాలు విధించవచ్చని సంకేతాలు ఇచ్చింది. అలాగే, బ్రెజిల్ యొక్క స్వేచ్ఛా పూరిత ఎన్నికలు, భావ ప్రకటనా స్వేచ్ఛపై అమెరికన్లు కుట్రపూరితంగా దాడులు చేస్తున్నారని లూయిజ్ ఇన్సియో ఆరోపించారు.అయితే, బ్రెజిల్ స్వయం పాలన హక్కును రెట్టింపు చేశారు.. బ్రెజిల్ స్వతంత్ర సంస్థలు కలిగిన సార్వభౌమ దేశం, ఎటువంటి బెదిరింపులకు భయపడదని అధ్యక్షుడు లూయిజ్ ఇన్సియో లులా డా సిల్వా తేల్చి చెప్పారు. అంతేకాకుండా, బోల్సోనారోపై చట్టపరమైన చర్యలు పూర్తిగా దేశీయ విషయమని నొక్కి చెప్పారు. తిరుగుబాటుకు ప్రణాళిక వేసిన వారిపై న్యాయపరమైన చర్యలు తీసుకునేందుకు బ్రెజిల్ న్యాయ శాఖ చూసుకుంటుందన్నారు. ఇతర దేశాల నుంచి వచ్చే బెదిరింపులు లేదా ఒత్తిళ్ల దేశ న్యాయస్థానాలను ప్రభావితం చేయవని హెచ్చరించారు. అలాగే, దేశ విదేశీ కంపెనీలు మన భూభాగంలో పని చేయడానికి బ్రెజిలియన్ చట్టాన్ని పాటించాలి అని అధ్యక్షుడు సూచించారు. కొత్త సుంకాలు వాణిజ్య అసమతుల్యత ద్వారా సమర్థించబడుతున్నాయనే ట్రంప్ వాదనను అధ్యక్షుడు లూయిజ్ ఇన్సియో లులా డా సిల్వా తోసిపుచ్చారు.

# బాలినేని,విజయసాయి.. వైసీపీయే వారికి దిక్కా?

విజయవాడ:2024 ఎన్నికల్లో వైసీపీ ఘోర పరాభవం తర్వాత ఒక్కొక్కరు మెల్లగా ఆ పార్టీకి దూరమయ్యారు. చిన్నా, పెద్దా చాలామంది నాయకులు జగన్ ని విమర్శించి పక్కకు వెళ్లిపోయారు. అలా వెళ్లిన వారిలో ఇద్దరు కీలక నేతలు విజయసాయిరెడ్డి, బాలినేని శ్రీనివాసులరెడ్డి. ఒకరు జగన్ కి దగ్గరి బంధువు అయితే, మరొకరు ఆత్మబంధువు లాంటివారు. ఇద్దరూ వైసీపీ అధికారంలో ఉ న్నప్పుడు చక్రం తిప్పారు, అధికారం పోగానే వివిధ కారణాలు వెదుక్కుని మరీ జంప్ అయ్యారు. అయితే వీరిద్దరికీ బయట ఉక్కపోతగానే ఉంది. అలాగని నిన్న వెళ్లిపోయి ఈరోజు తిరిగి రావడమంటే మరీ అవమానం. అందుకే ఆలోచిస్తున్నట్టున్నారు. ఇప్పటి వరకు దీన్ని కేవలం పుకారు అనుకున్నా.. రాబోయే రోజుల్లో ఇదే నిజం అయ్యే అవకాశాలను కొట్టిపారేయలేం.

వ్యవ'సాయి'రెడ్డి పరిస్థితి ఏంటి..?

రాజ్యసభ సభ్యత్వానికి, పార్టీకి ఏకకాలంలో రాజీనామా చేశారు విజయసాయిరెడ్డి. ఆయన ఎగ్జిట్ ఎవరూ ఊహించనిది. ఎందుకంటే.. వైఎస్ఆర్ తోనూ, జగన్ తోనూ ఆయనకున్న అనుబంధం అలాంటిది. అయితే 2024 ఎన్నికలకు ముందే విజయసాయిరెడ్డికి వైసీపీలో ఎదురుదెబ్బలు తగిలాయి. రాజ్యసభ సభ్యుడిగా హ్యాపీగా ఉన్న ఆయన్ను తీసుకొచ్చి నెల్లూరు ఎంపీగా పోటీ చేయమన్నారు. ఇష్టం లేకపోయినా ఆ బాధ్యత భుజాన వేసుకుని పోటీ చేసి ఘోరంగా ఓడిపోయారు. ఇక పార్టీలో సజ్జల ప్రాబల్యం పెరిగిపోవడం కూడా విజయసాయికి ఇబ్బందిగా మారింది. దీంతో ఆయన కోటరీ అంటూ వ్యాఖ్యలు చేసి బయటకు వెళ్లిపోయారు. ఇతర పార్టీలో చేరతారనే ప్రచారం జరిగినా, తాను వ్యవసాయానికే పరిమితం అవుతానని ఖరాఖండిగా చెప్పారాయన. కానీ ఆ పని కూడా మొదలు పెట్టలేదు. ఆయన ప్రయాణం రాజకీయమేనని తేలిపోయింది. అయితే విజయసాయిరెడ్డికి ఇతర పార్టీల్లో అవకాశం ఉండదు అనే విషయం కూడా తేలిపోయింది. దీంతో ఆయన తిరిగి వైసీపీ గూటికి చేరతారనే ప్రచారం జరుగుతోంది. జగన్ తో ఆయన కలసి ఉన్న పాత ఫొటోలను కొత్తగా వైరల్ చేస్తున్నారు. మరోవైపు వైసీపీనుంచే సోషల్ మీడియాలో కౌంటర్లు పడుతున్నా.. ఆ పార్టీలోకి విజయసాయి రీఎంట్రీని మాత్రం కొట్టిపారేయలేం.

బాలినేని దారెటు..?

2024 ఎన్నికల తర్వాత కూటమి విజయం ఈవీఎంల విజయం అంటూ రచ్చ



చేశారు బాలినేని శ్రీనివాసులరెడ్డి. కోర్టులో కేసులు కూడా పెట్టారు. అలాంటి బాలినేని రోజుల వ్యవధిలోనే వైసీపీకి గుడ్ బై చెప్పేసి జనసేన కండువా కప్పుకున్నారు. కానీ జనసేనలో ఆయనకు పెద్ద ప్రయారిటీ దక్కలేదు. ఇటు ప్రకాశం జిల్లాలో బాలినేనికి టీడీపీతో పాత గొడవలున్నాయి. అవి కూడా ఇంకా సద్దుమణగలేదు. బాలినేనిని జనసేన నేతగా ఎవరూ గుర్తించడం లేదు. దీంతో ఆయన ఆ పార్టీతో అంటీముట్టనట్టుగానే ఉన్నారు. ఇటీవల ప్రకాశం జిల్లా పర్యటనకు వచ్చిన డిప్యూటీసీఎం పవన్ కల్యాణ్ ని బాలినేని కలసినా పెద్ద హడావిడి లేదు. ఇలాంటి దశలో బాలినేని తిరిగి వైసీపీ గూటికి చేరతారనే పుకార్లు మొదలయ్యాయి. అంటే ఇక్కడ బాలినేనికి వైసీపీ మినహా వేరే ఆప్షన్ లేదు అనే విషయం తేలిపోయింది.

ముహూర్తం ఎప్పుడు..?

విజయసాయిరెడ్డి, బాలినేని ఆల్రెడీ జగన్ ని కలసి మంతనాలు సాగించారని, పార్టీలోకి తిరిగి వచ్చేందుకు డేట్ ఫిక్స్ చేసుకున్నారనే టాక్ వినపడుతోంది. అయితే ఈ వార్తల్ని పూర్తిగా నమ్మలేం. ఇక విజయసాయిరెడ్డి, బాలినేని వర్గాలు కూడా ఈ వార్తల్ని ఖండించకపోవడంతో ఈ అనుమానాలకు బలం చేకూరుతోంది. వారిద్దరూ నిజంగానే తిరిగి వచ్చేస్తారా..? వచ్చేస్తే వైసీపీలో వారికి పునర్వైభవం దక్కుతుందా..? జగన్ మళ్లీ తన కోటరీలోకి తీసుకుంటారా..? సజ్జలతో విజయసాయి, వైవీ సుబ్బారెడ్డితో బాలినేని అడ్జస్ట్ కాగలరా..? వీటికి కాలమే సమాధానం చెప్పాలి.

Printed, Published & Owned by **MEDE SHANTHI KUMAR**, Printed at **SPOORTHI PRINTERS,** H.No: 7-8-94/2, Sri Nagar Colony, Panagal Road, Nalgonda, Dist: Nalgonda, State Telangana. Pin: 508001, Published From **SPOORTHI PUBLICATIONS,** H.No: 7-8-94/2, Sri Nagar Colony, Panagal Road, Nalgonda, Dist: Nalgonda, State Telangana. Pin: 508001 Editor: **MEDE SHANTHI KUMAR.**